# పండుగలు పూజలు పాటలు

సంకలనం, స్వరకూర్పు

'కళాప్రపూర్ణ'

**డా॥ అవసరాల (వింజమూరి) అనసూయాదేవి**

**ప్రచురణ**

కార్యనిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

# PANDUGALU PUJALU PATALU

Collection of Songs with Carnatic Notations

By

**Dr. AVASARALA (VINJAMURI) ANASUYADEVI**

T.T.D. Religious Publications Series : No.824

© All Rights Reserved

First Edition : 2009, 2014, 2017

Copies :

Published by
**Sri Anil Kumar Singhal I.A.S.,**
Executive Officer,
T.T.Devasthanams,
Tirupati - 517 507

Printed at :
Tiurmala Tirupati Devasthanams Press,
Tirupati.

# ముందుమాట

గ్రామీణుల మౌఖిక వాక్సంపద జానపద సాహిత్యం. పండితులను, పామరులను ఆనందింపజేసేవి జానపద గేయాలు. ఎంతో పురాతన ప్రాభవాన్ని సంతరించుకొన్న ఈ గీతాలు చాలవరకు మన సంప్రదాయ వ్యవహారాలలో ఇపుడు కనుమరుగవుతున్నాయి. అటువంటి అపురూపమైన అమూల్య గీతాలను ఎంతో శ్రమపడి సేకరించి వాటికి సంగీతాన్ని సమకూర్చడం అరుదైన విషయం. తరతరాలుగా విశేషవ్యాప్తిలో ఉన్న స్త్రీల పాటలివి. వీటిని సంగీతాభిరుచి కలవారు పాడుకునేందుకు వీలుగా స్వరపరచినవారు శ్రీమతి అవసరాల (వింజమూరి) అనసూయాదేవిగారు.

మన పూర్వ సంస్కృతి తన ఉనికిని కోల్పోతున్న ఈ తరుణంలో ఇటువంటి పాటలతో మన ఆచార సంప్రదాయాలను ప్రజలకు పరిచయం కావించడం హర్షింపదగిన విషయం. ముఖ్యంగా హైందవ సామాజిక వ్యవస్థలో గృహిణిగా స్త్రీ నిర్వహించే పాత్ర అతి ప్రధానమైనది. భారత స్త్రీ తన గృహంలోని వారందరికి శుభం కలగాలని అనవరతం కోరుకోవడం పరిపాటి. కనుకనే పండుగలు పూజలు జరిపేటప్పుడు సాంప్రదాయపు పాటలను శుభకార్యాలలో తరచుగా స్త్రీలు పాడతారు.

జానపద సాహిత్య పరిమళాన్ని హత్తుకొన్న ఈ గీతాలన్నీ అమూల్యమైనవి. ఎంతో భద్రపరచుకోదగినవి. ఇట్టి పదాలను శ్రమపడి సేకరించి స్వరపరచిన శ్రీమతి అనసూయాదేవిగారి కృషికి మా అభినందనలు. ఈ పాటలు సంగీత సాహిత్య ప్రియుల ఆదరాభిమానాలను చూరగొంటాయని భావిస్తూ, ఈ పుస్తకాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం స్వీయ ప్రచురణగా స్వీకరించి ముద్రించింది. పాఠకులు సమాదరిస్తారని ఆశిస్తున్నాం.

కార్యనిర్వహణాధికారి

**తిరుమల తిరుపతి దేవస్థానములు**

# అంకితం

తిరుమలేశుని పాదపద్మములకు
ఈ పుస్తకం
సభక్తికంగా సమర్పితం.

-అనసూయ

# పరిచయం

కళాప్రపూర్ణ డాక్టర్ అనసూయాదేవితో నా పరిచయం 50 ఏళ్ళ నాటిది. అంటే స్వర్ణోత్సవం అయిందన్న మాట.

అనసూయ 10 యేళ్ళలోపు పిల్లగా ఉన్నప్పుడే, హాస్యరస పితా మహుడు, సంగీతజ్ఞుడూ అయిన కీ॥శే॥ వల్లూరి జగన్నాథరావుగారితో కలిసి, గ్రామఫోన్ రికార్డ్సు ఇవ్వడానికి మద్రాసు వచ్చింది, తన తల్లిదండ్రులతో సహా. అప్పుడే, కర్ణాటక సంగీతపు రికార్డ్సు ఇవ్వడానికి, నేను నా తండ్రిగారితో వచ్చాను. 1933-34లో అనుకుంటాను. అనసూయ చక్కగా కర్ణాటక సంగీతం పాడడమే కాక, ఎంతో నైపుణ్యంతో తెలుగు జానపద గేయాలు రికార్డ్సు ఇస్తుంటే విని, నేను చాలా మెచ్చుకున్నాను.

అలాంటి అనసూయ, 50 యేళ్ళ అనుభవంతో, కృషితో, లలిత, జానపద సంగీతాల్లో ప్రావీణ్యం సంపాదించి, దానికి తగిన గుర్తింపుగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిచేత 'కళాప్రపూర్ణ' గౌరవం పొందిందంటే ఆశ్చర్య మేముంది?

50 యేళ్ళ నుంచీ, శాస్త్రీయ సంగీతపు దృఢ పునాదులపైని తను కంపోజ్ చేసిన లలిత భావ సంగీతంతోపాటు, తనకు అభిమానమైన, జానపద సంగీతాన్ని కూడా, కచేరీలలోనూ, రేడియో, గ్రామఫోన్ రికార్డ్సు ద్వారాను, సినిమాల ద్వారాను, అనసూయ ప్రచారం చేస్తూనే ఉంది.

తాను సంపాదించిన ఈ కళావిజ్ఞానాన్ని గ్రంథరూపంగా ప్రజలకు అందచేస్తుందంటే, ఇది తెలుగు సాహిత్యానికీ, సంగీతానికీ కూడా అమూల్య మైన సేవ అన్నమాట. ఇంతవరకూ, ఆంధ్రప్రభుత్వం, సంగీత అకాడమీ సహకారంతో 'కృష్ణశాస్త్రి కృతులు' (ఆమె కంపోజ్ చేసిన సంగీతంతో) 'జానపద గేయాలు' అన్న రెండు గేయ సంపుటాల్ని కర్ణాటక 'నొటేషన్'తో స్వరపరచి ప్రచురించింది.

ఇప్పుడూ తనవద్ద కొల్లలుగా ఉన్న 'స్త్రీల పాటలు' స్వరపరచి ప్రచురిస్తూ, నాతో గల చిరకాలమైత్రిని పురస్కరించుకుని, నన్ను కొన్ని పరిచయ వాక్యాలు వ్రాయమని కోరింది. నేను అంగీకరించాను. నా దృష్టిలో, భగవంతుడిలాగ, వివిధ రూపాల్లో విరాజిల్లుతూ ఉన్న సంగీతం అంతా ఒక్కటే, అది ఒక సముద్రం. శాస్త్రీయ సంగీతమైనా, లలిత సంగీతమైనా, జానపద సంగీతమైనా ఆ మహాసముద్రంలో కలిసే నదులే.

ఈ 'స్త్రీల పాటలు'' ప్రజాబాహుళ్యం పాడుకునే జానపద సంగీతానికి, శాస్త్రీయ సంగీతానికి మధ్య వంతెన లాంటివి ఈ పాటలు. ముఖ్యంగా పట్టణాల్లో సంస్కారం గల స్త్రీలు పాడుకొనేవి కనుక, సాహిత్యం బాగుండడమే కాక, వీటి సంగీతం, చాలావరకు రాగ తాళ బద్ధం అయి, శాస్త్రీయ సంగీతానికి చేరువగా ఉంటుంది.

నేను ఈ గ్రంథానికి పరిచయ వాక్యాలు వ్రాస్తూ ఈ కృషి ఇంకా సాగించాలని, అనసూయని ఆశీర్వదిస్తున్నాను.

- డి.కె.పట్టమ్మాళ్

# పరిచయ వాక్యాలు

అనసూయతో నాకు దాదాపు 45 యేళ్ళ పరిచయం. 1942లో, ఆమె ఆకాశవాణి, మద్రాసులో, మ్యూజిక్ కంపోజర్‌గా పని చేస్తున్నప్పుడు, మా సోదరుడు విజయకృష్ణ ద్వారా పరిచయమయింది. అనసూయ రత్న పాపకు తల్లి అయిన రోజుల్లో, మా ఇంటి ప్రక్కన కాపురం ఉండేవారు. అప్పటి నుంచి మేము చాలా సన్నిహితులం అయ్యాం. మా కళాస్నేహం పెరిగింది. మాది పరస్పరాభిమానం.

కవులు, కళాకారులు కుటుంబంలో పుట్టిన అనసూయకి సంగీతం అభిమాన కళ కావడం సహజం. కర్ణాటక సంగీతంలో సంగీత సామ్రాట్ కీ॥శే॥ శ్రీ మునుగంటి వెంకటరావు పంతులుగారి శిష్యురాలు. శాస్త్రీయ సంగీత జ్ఞానంతో, లలిత, జానపద సంగీతాలను క్రొత్త పంథాలో నిర్మించి, తెలుగువారి నవ్య సంగీతానికి మార్గదర్శకురాలయింది. అనసూయ మ్యూజిక్ కంపోజర్‌గా సంగీతం కూర్చిన నవకవుల గేయాల్ని, పదాలూ, జావళీల పోకడలను స్ఫురింపచేస్తూ, భావపూరితంగా పాడేది. అలాగే ఎన్నో వన్నె వన్నెల జానపద గేయాలను 'జానపద గేయాలు ఇంత బాగుంటాయా' అని అనిపించేలాగ అనసూయ పాడుతూండగా విని ఆనందించాను. సంగీతంలో క్రొత్త పంథాని త్రొక్కిన విప్లవకారిణి అనసూయకు నా ఆశీస్సులు ఆనాడే అందించాను.

తరతరాల నుంచి ప్రజాదరణ పొందుతూ విశేష వ్యాప్తిలో ఉన్న స్త్రీలపాటల్ని, సంగీతాభిరుచి కలవారు పాడుకోడానికి వీలుగా సంకలనం చేసి, స్వరపరచి ప్రచురించడం, సంగీతకళకు, సంగీత లోకానికి అనసూయ చేసిన అమూల్య సేవ. అందుకు నేను ఆమెను శ్లాఘిస్తూ, మనసారా ఆశీర్వదిస్తున్నాను. ఈ పురాతన కళా సంస్కృతిని పొందుపరచవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది. ఎన్నో పురాతన రాగాలు జానపద గేయాల్లో పుట్టి, శాస్త్రీయ సంగీతంలో ప్రవేశించాయి. అలాంటి అనాది రాగాల్ని జానపదులు పాడుతుంటే, ఆ నుడికారంలోనే స్వరపరచి, పొందుపరచి ప్రచారం చేసిన కీర్తి అనసూయకు దక్కింది. ఈ సేవ నిరాటంకంగా సాగడానికి ఆమెకు భగవంతుడు ఆయురారోగ్యాల్ని ప్రసాదించు గాక.

- టి. ముక్త

# ప్రశంసా వాక్యాలు

పల్లెలే మన దేశానికి పట్టుకొమ్మలు. పల్లెపడుచుల మనోద్వేగాలే మన సంస్కృతికి ప్రతిబింబాలు. అణుయుగంలో పరుగెత్తే మనకి ఈ ప్రతి బింబాలు ఎలా దొరుకుతాయి? పాశ్చాత్య నాగరికతకై ఉవ్విళ్ళూరే ప్రజల మనోప్రవృత్తికి ఈ సహజభావ ప్రకటితాలను ఏ విధంగా దగ్గరగా తీసుకు వెళ్లాలి? ఈ ప్రశ్నల జవాబే శ్రీమతి అనసూయాదేవిగారి అయిదు దశాబ్దాల కృషి.

పండితులను, పామరులను - పట్నవాసీయులను, పల్లెవాసీ యులను ఒకే విధంగా ఆకర్షింప చేసేట్లు జానపద సంగీతాన్ని సేకరించి, పరిశోధించి, సహజరీతిని పాడి పల్లెవాసీయులను సహితం మైమరపింప చేసిన ప్రతిభాశాలి శ్రీమతి అనసూయాదేవి. తెరమరుగున వింటే పల్లె వాసీయులే పాడుతున్నారా అనే సహజత్వాన్ని సృష్టింపగల్గినవారు ఆమెయే.

మంచికుటుంబంలో జన్మించి, చదువు, సంస్కారంకల్గి, మన సంస్కృతీ సంపదలో ఒక ముఖ్యభాగం అయిన జానపద సంగీతాన్ని ఒక సబ్జక్ట్‌గా తీసికొని దానిలో కళాపరిపూర్ణత చెందిన వ్యక్తి 'కళాప్రపూర్ణ' అనసూయాదేవిగారు. తన అయిదు దశాబ్దాల కృషిని తాను పాడి ప్రచారం చేయడమే కాకుండా తన అనుభవాన్ని భావితరాల వారికి పంచిపెట్టే సదుద్దేశంతో పెళ్ళిపాటలు, ఒక పుస్తకం, మేలుకొలుపులు, లాలిపాటలు, వృత్తిపాటల్ు, కోలాటంపాటలు, గొబ్బిపాటలు, మరొక పుస్తకం, పండుగ పాటలు, నోములు వ్రతాల పాటలు, సంవాదాలు సాంప్రదాయపు పాటలు, మంగళ హారతులు మొదలైన పాటలను పుస్తక రూపంలో పొందుపరచాలనే ఉద్దేశ్యం కడు ప్రశంసనీయం. సంగీతజ్ఞానం కల అనసూయగారు క్లిష్టమైన రాగాలలో ఉన్న జానపద గేయాలను కూడా సర్వసహితంగా పొందుపరచి ముద్రించడం వల్ల ఈ పుస్తకాలు ప్రజాదరణ పొంది బహుళ ప్రచారం చెందుతాయనడంలో ఎట్టి సందేహం లేదు. జానపద సంగీత ప్రచారానికి ఎనలేని మహోపకారం చేస్తున్న శ్రీమతి అనసూయ అక్కయ్యగార్కి నా ప్రత్యేక అభినందనలు.

ఇట్లు

**కుమారి శ్రీరంగం గోపాలరత్నం**

# ‘అ’ కారం

అక్షర మాలలోని మొదటి అక్షరం రెండుసార్లు ఉపయోగించే అవసరాల అనసూయతో మా పరిచయం మూడు పదులు దాటి - నాలుగో పదిలోకి వచ్చేసింది. తమిళంలో అచ్చులని ప్రాణమున్న అక్షరాలు ‘వుయిర్ ఎళుతుగళ్’ అంటారు. మా పేర్లు చాలామటుకు ప్రాణంలేని హల్లుల్తో ప్రారంభమవుతాయి. రెండు‘ఎ’ల అనసూయ, అవసరాల అనసూయ కాక మునుపే భావగీతాలకి తన గాత్రంతో ప్రాణం పోసింది.

దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు భావకవిత్వానికి ఒక రసప్రపూర్ణమగు వరవడి చుడితే, ఆ వరవడికి గానమాధురి యిచ్చినవారు వింజమూరి సోదరీమణులు. ముప్ఫై అయిదేళ్ళ క్రితం అనసూయ సీతలకి నేటి జయప్రద జయసుధల కంటే ఎక్కువ మంది అభిమానులుండేవారు. అయితే అది వాసిలో రాసిలో కాదు.

అసలు భావగీతాలు చదివినపుడు కంటే, పాడినపుడు మధురంగా ఉత్తేజకరంగా ఉంటాయి అన్నది. ‘ఓహో వసంతా - ఓయి వసంతా’ అని అనసూయ చిరు బొంగురు గళంతో పాడినపుడు, నిజంగా వసంతం, మన ముందు నిల్చున్నట్లే ఉండేది. బసవరాజువారి ‘గుత్తి వంకాయ కూరని’ మేనమామ కృష్ణశాస్త్రిగారి ‘జయ జయ ప్రియభారత’, శ్రీశ్రీ ‘ఆనందం అర్ణవమైతే’ నండూరివారి ‘ఎంకి పాటలు’ కొనకళ్ళవారి ‘మొక్కజొన్న తోటలో’, వీటిని ఈనాటి సినిమా పాటలకంటే ఎక్కువగా, ఒక కాలంలో హమ్ చేసే వారంటే అందుకు కారణం అనసూయ. భావగీతాలకి, తద్వారా సినిమా సంగీతానికి బాట వేసిన **‘లలిత సంగీత వైతాళికురాలు’**.

అనసూయ చక్కగా పాడగలదు, సరదాగా కబుర్లు చెప్పగలదు. శరీరంతోబాటు మనసుని కూడా నిత్య యవ్వనంతో చైతన్యవంతంగా ఉంచుకోగలదు. వీటన్నిటితోపాటు మన సంస్కృతిలోని ముఖ్యాంగమైన స్త్రీల పాటలని వెలికి తీసుకొచ్చి, వాటికి సశాస్త్రీయమైన బాణి కట్టి, ముందు

తరాలవారికి అందించాలని ఆశపడుతోంది. ఇది అందరూ ఆమోదించి, ప్రోత్సహించాల్సిన విషయం. స్త్రీలకి వానప్రస్థం లేదు కాబట్టి, అనసూయ బాధ్యతలన్నిటిని పూర్తిచేసి, గానప్రస్థం చేపట్టింది. ఒక రకంగా అనసూయ ప్రయత్నంలో తెలుగువారికి తమ సాంస్కృతిక సంపదని అందచేస్తున్నది.

ఏజాతి, ఏదేశం తన పూర్వ సంస్కృతిని, నాగరికతని మర్చి పోకూడదు. అలా తన పూర్వీకుల నాగరికతను విస్మరించి కొత్త సమాజం ప్రారంభిద్దామనుకున్నపుడు అది పునాదులు లేని భావనమవుతుంది. అనసూయ ఈతరం వారికి తమ సంస్కృతి ఏమిటో, వెనుకటి తరాలవారు ఎటువంటి ఆచార వ్యవహారాలు పాటించేవారో, ఈ స్త్రీల పాటల ద్వారా పరిచయం చేస్తున్నది. వెనుకటి తరంవారి జీవితాలకి దర్పణం పట్టి, వారి సరసోక్తులనీ, ఛలోక్తులనీ చరిత్ర పుటలలో బంధించి, రాబోవు తరాల వారికి అందిస్తున్నది. ఇది కొందరికి అర్థవిహీనమైన చాదస్తం పాటలుగా అనిపించవచ్చు. కాని ఈనాడు పందొమ్మిదవ శతాబ్దపు 'మోడల్ విలేజస్' అంటూ దేశదేశాలు, తమ తమ ప్రాచీన జీవన విధానాన్ని, అప్పటి విధంగా నిర్మించి, చూపిస్తున్నపుడు, ఈ పాటలు మటుకు ఒకనాటి తెలుగు జీవన విధానానికి ప్రతీకలు కావు - అని ఎవరనగలరు?

ఇరవై ఒకటవ శతాబ్దిలో అడుగుపెడుతున్న యీ సమయంలో ఇరవయ్యో శతాబ్ది మొదటి భాగంలో 'తెలుగువారు ఎలా ఉన్నారు' 'పెళ్ళి పేరంటాలు వంటి వేడుకలు ఎలా ఉండేవి?' అన్న విషయాలు తెలుసుకోవ డానికి ఈ యువతరం, ఇప్పుడు కాకపోతే, ఇంకో పాతికేళ్ళకైనా, ఈ పాటలని తమ పరిశోధనకి రిఫర్ చేస్తారన్న నమ్మకం నాకు ఉంది.

మల్లెమొగ్గల రవిక, జాజి మొగ్గల రవికా ఎలా ఉంటాయి? కమిటీ కోరి అంటే ఎలా ఉంటుంది? అన్న కుతూహలం నాకే కలిగినపుడు, ముందు తరాలవారికి ఎందుకు కలగదు? తప్పకుండా కలుగుతుంది. అటువంటి కుతూహలం, జిజ్ఞాస పాఠకులలో కలిగించడమే ఉత్తమ గ్రంథలక్షణం.

అనసూయ చాలా శ్రమపడి ఈ పాటలని ఎన్నో రోజులుగా సేకరించి, అపురూపంగా పదిలపరచి ఈనాడు గ్రంథరూపంలోకి తీసుకొచ్చారు. మంచిది ఒక పువ్వు వికసిస్తేనే మనకి ఎంతో కనుల పండుగగా ఉంటుందే - నూరు పువ్వులు వికసించినపుడు ఎంత మనోహరంగా ఉంటుందో?

ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి 'కళాప్రపూర్ణ' అందుకుని, గృహ లక్ష్మి స్వర్ణ కంకణంతో గౌరవింపబడిన, రెండు 'అ'ల అనసూయ ఒక మంచి పని చేస్తోంది. దానిని ప్రోత్సహించి, మేమూ వున్నాము అని సరసన నిల్చునే ఫ్రండ్సులో...

- మాలతీ చందూర్

# 'సంగీత త్రివేణి'

సంగీతమపి సాహిత్యమ్ !
సరస్వత్యా స్తన ద్వయమ్
ఏకమాపాత మధురమ్
అన్యదాలోచనామృతమ్ !

ఆపాత మధురమైన సంగీతాలాపన ద్వారా శ్రోతల మనస్సులను ఉఖ్ఖూతలూగిస్తూ గానకళా రంగానికి ఎనలేని సేవ చేస్తున్నారు శ్రీమతి అనసూయాదేవిగారు. అర్ధ శతాబ్దికి పైగా.

నాటి భావకవుల మధుర గీతాలకు లలిత స్వర రచనలను కూర్చి, తమ సోదరి సీతాదేవిని కలుపుకొని పాడి, పండిత ప్రశంసల నందుకున్నారు. లలిత సంగీతానికి శాస్త్రీయ సంగీతం ప్రక్క స్థానం చేకూర్చినట్టి ఖ్యాతి అనసూయాదేవి గారిదే ననవచ్చు. అజ్ఞాత కవుల కలాలనుండి జాలువారి జానపదుల గళాలలో వినవచ్చే మట్టిలోని మాణిక్యాలవంటి గేయాల నెన్నిటినో సేకరించి వాటికంటియున్న దుమ్మూ ధూళులను దులిపి, చక్కటి మెరుగులను కూర్చి, సభారంజకంగా ఆలపించి, ప్రజలను మైమరపింప చేశారు. జానపదగేయం అనగానే మనకు స్ఫురించేది వింజమూరి సోదరీ మణులు. శాస్త్రీయ లలిత, జానపద, సంగీతాల త్రివేణీ సంగమ రూపులైన అనసూయాగారిని ప్రజలూ - ప్రభుత్వమూ,ఉరు బిరుదావళులతోనూ ఘన సన్మానాలతోనూ సత్కరించింది. సత్కరిస్తోంది.

పరునవేదిలాంటి వీరి స్వరరచన ఇత్తడినైనా పుత్తడి చేయక మానదు. కవివాణి ఎలాగున్నా అనసూయగారు కనుక బాణీని కూరిస్తే వినేవారి గుండెల్లో పదికాలాలపాటు గుబాళిస్తూనే ఉంటుందా పాట.

ఇప్పటికైనా జాతీయ అంతర్జాతీయ మన్ననలందినట్టి వీరి గీతాలు గాలిలో కలిసిపోకుండా, అక్షరబద్ధం కావడం ఎంతైనా సంతోషింపదగినది. గాయకులకు, మార్గదర్శకంగాను, సంగీతానురక్తులకు కొంగు బంగారం గానూ స్వరరచనాబద్ధమైనవి ఈ గీతాలు.

పురాతనమైనవీ, సాంప్రదాయబద్ధమైనవీ, తెలుగువారి దైనందిన జీవితంలో తటస్థపడే అనేక సంఘటనలు - సన్నివేశాలతో ముడిపడి ఉన్నట్టివీ గీతాలు. అజ్ఞాత వాగ్గేయకారులు తెలుగు తల్లికి అర్పించిన ఈ గీతికా సుమాలకు తగిన స్వరరచన చేసి, నేల నాలుగు చెరగులా నినదించేటట్లు రూపొందించారు అనసూయాదేవిగారు.

ఈ పాటలను పరిశీలిస్తే, ప్రజల జీవన విధానంలో ఎంతో ఘన సంబంధం కలిగినవిగా స్పష్టపడుతుంది. గ్రామీణ వాతావరణం పూర్తిగా అదృశ్యంగా కాని ఊళ్ళలో ఇప్పటికీ, పండుగా - పబ్బాలలోను, విందులు - వినోదాలలోను, పెళ్ళి - పేరంటాలలోను, ఈ పాటలు వినబడు తుంటాయి. ముఖ్యంగా స్త్రీలు తమ రోజువారీ కార్యక్రమంలో ఒక భాగంగా వీటిని పాడుకుంటూనే ఉంటారు. భగవన్నామాలతో విరాజిల్లుతూ భక్తి ప్రపూరితంగా ఆలపించబడే మేలుకొలుపు పాటలు, లాలి పాటలు, మంగళ హారతులు మొదలైనవెన్నో! ఇవి భగవదారాధనా కైంకర్య రూపమైనవి.

తరతరాలుగా పెళ్ళిపేరంటాలలో పాడే పాటల్లో వియ్యాలవారి వేళాకోళాలు, మంగళహారతి పాటలు మానసికోల్లాసాన్ని కలిగించేవి. ఇలాగ అనేకం నిసర్గ మనోహరమైన నేటి నాగరిక ప్రపంచంలో క్రమక్రమంగా తెర

మరుగైపోతూ, కాలగర్భంలో కలిసిపోతున్న వాటిని సేకరించి, శాస్త్రీయ రాగ తాళాలతో స్వరబద్ధమొనర్చి వాటికి శాశ్వతత్వాన్నాపాదించిన అనసూయాదేవిగారి కృషి అనన్య సామాన్యమూ, అభినందనీయం. వారికివే నా నమో వాక్కులు.

- డాక్టర్ నిర్మలాదేవి

# నాకు తెలిసిన అనసూయ

నా చిన్నతనంలో కృష్ణశాస్త్రిగారికంటే వింజమూరి సిస్టర్స్‌కే పాప్యులారిటీ ఎక్కువ అనడం అతిశయోక్తి గాదు అనసూయా సీతలిద్దరని. ఎవరి ప్రతిభ వారిదేనని - మాకూ వయసు పెరిగాక తెలిసిన సత్యం. కృష్ణశాస్త్రిగారిల్లు - ఒక నిత్య సాహితీ సభ. నేను తొలిసారిగా అనసూయని అక్కడే చూశాను. ఇది ఎప్పటి మాటో. కాని ఈ నాటికీ అనసూయ అలాగే నిగర్వీగా, నిత్య నూతనంగా ఉండడం గర్వించ తగిన మాట.

జానపదగేయం ఎంత నిత్య నూతనమో, అనసూయ కూడా అంతే. ఆమె కంఠంలో ఆ పదాలు పోయే హొయలు - తెలుగువారి కెవరికీ ప్రత్యేకం చెప్పక్కరలేదు. ఎప్పుడో చేయవలసిన ఈ పనికి అనసూయ యింత లేటుగానైనా పూనుకోవడం ఎంతో సంతోషింపతగ్గ విషయం. ఎందుకంటే జానపద గేయం నెమ్మది నెమ్మదిగా కనుమరుగైపోతోంది. లేదా కలుషితం అయిపోతుంది. అనసూయ ప్రచురించిన యీ పాటలు యువతరానికి - సిసలైన జానపదాలెంత రమ్యంగా, హృద్యమంగా వుంటాయో చాటి చెప్తాయి. మహిళల మనసున దోబూచులాడే గంభీరమైన భావాలు, సరదాలు - అన్నీ కళ్ళకు కట్టినట్టు గేయాలు చెప్తున్నాయి. పాడుకో కోరిన వారి కనువుగా స్వరం జతపరచడం - గొప్ప పని. స్వరానికొదగని కొన్ని - గమకాలు పాడేవారి ప్రతిభని సవాల్ చేస్తాయి. అవి నేర్చుకున్నవారు అనసూయ వంటి వారి దగ్గర తగిన శిక్షణ పొందాలి. ఈ తరగని సాహితీ గనిలో అనసూయ యింకా తవ్వడం పూర్తి చేయలేదు. పని ఆపకుండా - యిలా అన్ని పాటలూ వరుసగా పాఠకలోకానికి అనసూయ అందించాలని నా

ఆశ. అంతే కాదు, యువతీ యువకులని శిక్షణకై స్వీకరించి - పాటలు నేర్పే పని కూడా అనసూయ చేపట్టాలని నా కోరిక. ఎందుకంటే అల్లాటప్పా పాటలన్నీ నేడు జానపదాలై కూర్చుంటున్నాయి. అటువటి అవాంఛిత స్థితి రాకూడదు. జానపద గేయం జనం హృదయానికి ప్రతీకగాని, అసభ్యతకి కానేకాదు. జానపద శిక్షణా కేంద్రం అనసూయ స్థాపిస్తే - మన సాహిత్యానికీ సంగీతానికీ ఎంతో సేవ చేసిన వ్యక్తి అవుతుంది. ఆ పని కామెకు హితోధిక ప్రోత్సాహం మన రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖలూ అందించుతారని ఆశిద్దాం.

- కె. రామలక్ష్మి

# నా మాట - నా పాట

నేను అభ్యసించింది, ఆరాధించేది, నాదస్వరూపమైన శాస్త్రీయ సంగీతం అయితే, నేను ప్రేమించి ప్రచారం చేస్తున్నది, కళాస్వరూపం అయిన లలిత సంగీతం, జానపద సంగీతం అయ్యాయి. ఈ మూడు ప్రవాహాల సమైక్యతే, అనంతం, అగాధం, అపారం అయిన సంగీత త్రివేణి.

మా తాత తండ్రుల స్వగ్రామం పిఠాపురం. నేను పుట్టి పెరిగినది కాకినాడలో నేను రెండుచోట్లా ఉంటుండేదాన్ని. ఈ నాగరిక గ్రామీణ వ్యవస్థల రాపిడి, లలిత జానపద సంగీతాలతో గాఢమైన సాన్నిహిత్యంగా నాలో రూపొందింది. జమీందారీ స్థలమైనా, పెద్ద గ్రామంలాగుండే పిఠాపురంలోను, పెద్ద రేవు పట్టణం అయినా, గ్రామ వాతావరణం కూడా మిళితమైయున్న కాకినాడలోనూ కూడా, నిత్యమూ నా వీనులకు విందుచేసి, నా హృదయ తంత్రుల్ని స్పందింపచేసేవి జానపద గేయాలు. లెక్కలేనన్ని జానపద గేయాల్ని ఆ రోజుల్లోనే సేకరించాను. ఆ జానపద గేయాలకి కర్ణాటక లలిత సంగీతాలతో పాటు ఓ స్థానం సంపాదించ గలుగుతాననీ, రేడియోలో సభల్లో పాడగలుగుతాననీ, పుస్తకాలు వ్రాస్తాననీ అప్పుడు అనుకోలేదు. 'హాబీ' (Hobby) గానే సేకరించాను. ఆ జానపద గేయాల్లో నన్ను ఎక్కువగా ఆకర్షించినవి, శాస్త్రీయ సంగీతానికి సన్నిహితంగా ఉన్న స్త్రీల పాటలు. ఎన్నో రకరకాల స్త్రీల పాటలు పాడగలిగిన, గతించిన మా ముసలమ్మలెందరో నాకు సంగీత జ్ఞానం కలిగినదాకా బ్రతికి ఉండడం, నిజంగా నా అదృష్టం అనుకుంటాను. మా కాకినాడ, ఆరిళ్ళ అగ్రహారంలో, విజయలక్ష్మి అత్తయ్య నేర్పిన పాటలు, నా పెత్తల్లి బుల్లెమ్మా యక్కయ్య,

పినతల్లి కామేశ్వరి అక్కయ్య ఇచ్చిన పాటలు, మా అమ్మ నేర్పిన కొల్లలు మంగళ హారతులు, మా సూరమ్మ వదినె, ఆమె అక్కలూ, ఇంకా ఎందరో వయోవృద్ధులు, ఇచ్చిన పాటలు నేర్చుకుని, వాటికి మెరుగులు పెట్టి నా పద్ధతి (Style)లో పెళ్ళిళ్ళలోనూ, అప్పుడప్పుడు సభల్లోనూ పాడడం ఆనాటి రివాజు. ఆ పాటల్ని జ్ఞప్తికి తెచ్చుకుని, రాగ తాళాలతో స్వరపరచి, పుస్తక రూపంగా పొందు పరచడం, ఈనాటి నా ధ్యేయం.

కళాత్మకమైన జానపద వాఙ్మయం అంతటిలోనూ, అధికంగా ఆత్మీయత (సెంటిమెంట్) కలిగి, ప్రజాబాహుళ్యానికి హితమై, సన్నిహిత మైనవీ, సాహిత్య, సంగీత, సంస్కారము గలవీ స్త్రీలపాటలు.

ఈ పాటలు నేను దాదాపు 45, 50 సంవత్సరాల క్రిందట సేకరించినవే. స్వరం వ్రాసి ప్రచురించడం మాత్రమే ఇప్పుడు చేసిన పని. ఈ సేకరణ ఒక సంస్థ ఉద్యోగం కోసం చేసినపని కాదు. ఈ పాటలు నా కిష్టం. ఈ సేకరణ ఉద్యమంగా మారింది. స్త్రీ పాటలలో చాలా వరకు పల్లెలలోనూ, పట్టణాలలోనూ, కాస్త విద్యా సంస్కారాలుకల స్త్రీలు ఎక్కువగా పాడుకునేవి. అందువల్ల వీటి సాహిత్యము బాగుండటమేకాక, సంగీతము కూడా మరీ పల్లెటూరి జానపద బాణీలోకాక, శాస్త్రీయ రాగాలలో ఉంటుంది. కొన్నిపాటలు పూర్తిరాగాలలో ఉండవు. ఆ రాగచ్ఛాయలు మాత్రమే తెలుస్తూ ఉంటాయి. ఒక్కొక్కప్పుడు రాగ ప్రయోగాల్ని బట్టి కూడా రాగం నిశ్చయించవలసి ఉంటుంది. జానపద గేయాలలో అన్యస్వర ప్రయోగాలు కూడా ఉంటూంటాయి. ఆరోహణావ రోహణములు పూర్తిగా లేక, రాగచ్ఛాయలు మాత్రమే కన్పడే పాటలకు మాత్రం ఫలానా రాగస్వరాలు

అని వ్రాశాను. కొన్ని పండుగల (పల్లెటూళ్ళలో) పాటలు మాత్రం ఫక్కా జానపద గేయాల ధోరణిలో ఉంటాయి. ఒక్కొక్కప్పుడు కొన్ని పాటలు చిన్న చిన్న మార్పులతో ఒకేవరుస (ట్యూన్)లో ఉంటూంటాయి. ఇన్ని పాటలు దాదాపు ఒక్కలాగున్నా యేమిటని మనం అనుకోకూడదు. అవి వాళ్ళ మనస్తత్వాలకి నచ్చిన వరుస లన్నమాట. చాలా పాటలలో, ఒక చరణం ఎలాగుంటుందో, మిగిలిన పాటంతా అదే వరుసలో ఉంటుంది. ఇదే జానపద గేయం ప్రత్యేకత. పల్లవిని పదేపదే ఆలపించినా విసుగెత్తం. సులభమైన స్వరాల కలయికతో వీనుల విందుగా ఉంటుంది.

హిందూ స్త్రీల దైనందిన గృహజీవితము, ఒక ప్రక్క సంసార యుతమైన ఐహిక శ్రమ, మరొక ప్రక్క ఆ శ్రమను మరపించే ఆధ్యాత్మిక పరమైన భావన పండుగలూ, పూజలకు ఉంది. స్త్రీల పాటల్లో పండుగలకీ, పూజలకీ ప్రత్యేక స్థానం ఉంది.

పండుగలకీ, పూజలకి సంబంధించిన పాటలు ఎన్నో ఉన్నాయి. పాటలులేని పండుగలూ, పూజలూ కూడా ఉన్నాయి. కాని నేను పాటలున్న వాటినే ఏరి, ఆ పాటల్ని సంగీతంతో సహా ఈ సంపుటంలో మీకు అందజేస్తున్నాను. పట్టణ వాసుల పండుగ పాటలే కాక, పల్లెవాసీయుల పండుగ పాటలు కూడా కొన్ని ఉన్నాయి.

ఈ పాటల్లో, ఆదివారాల నోము పాట, నవగ్రహాల పూజపాట, మానసపూజ పాటలాంటివి, ఎన్నో అరుదైనవి, అపూర్వమైనవి ఉన్నాయి.

ఈ పాటలు సేకరణకు తోడ్పడిన నా బంధువులకి (పేరు వేయవద్దని కోరారు) నా కృతజ్ఞతలు.

పండుగలన్నింటినీ పాటిస్తూ, నోములూ, వ్రతాలూ ఆచరిస్తూన్న హిందూ స్త్రీలు, నాటికీ నేటికీ ఉంటూనే ఉన్నారు. ఈ పాటల్ని పాడి ప్రచారం చేసిన గాయకురాలిని కాబట్టి, వీటిని నాలాగే ఎందరో పాడుకోవాలన్న అభిలాషతో, ఈ పాటల్ని స్వరపరచి, రాగతాళాలు తెల్పుతూ ప్రచురించాను.

నా కృషిని సహృదయంతో గ్రహించి ఈ పుస్తకానికి పరిచయ వాక్యాలు వ్రాసిన కళాసాహిత్యవేత్తలు "సంగీతకళానిధి" శ్రీమతి డి.కె. పట్టమ్మాళ్‌గారికి, ప్రశంసా వాక్యాలు వ్రాసిన సంగీత విద్వాంసులు శ్రీమతి ముక్త, కుమారి శ్రీరంగం గోపాలరత్నం గార్లకు, సాహిత్య విదుషీమణులు శ్రీమతి రామలక్ష్మి ఆరుద్ర, శ్రీమతి మాలతి చందూర్, శ్రీమతి డా॥ నిర్మలాదేవి గార్లకు కృతజ్ఞతాభివందనాలు.

- అనసూయ

# విషయసూచిక

| పాటలు | పుట |
|---|---|


ఏడుకొండలవాడ........................................ 1

మీ అమ్మ మీ అయ్య గైరమ్మా........................................ 3

కాళికాదేవి మా అమ్మ జననీ........................................ 7


## పూజలు


పూజసేయరే శ్రీహరికి ........................................ 10

ఆడంగా పాడంగా మా యింట వేలసె ........................................ 13

ఈశ్వర పుత్రునకు గజావతారునకు........................................ 16

శ్రావణ శుక్రవారం నోము పాట........................................ 29

ఒకసారి మా ఇంటికి వచ్చి చూడవే వరలక్ష్మి ........................................ ,33

నాగుల చవితి పూజ........................................ 36

భక్తితో తులసికి........................................ 37

గౌరం గౌరమ్మా ఎవరాడి బిడ్డమ్మ........................................ 40

బృందావనమ్ములో........................................ 41

బొమ్మల నోము ........................................ 42

సురలు అసురులు గూడి........................................ 43

ఆదివారాల పూజ పాట ........................................ 46

వరలక్ష్మి మీద పాట........................................ 54

దేవీ మీద పాట........................................ 56

భ్రమరాంబికాష్టకం .................................................. 58
పాలసముద్రము మీద పవళించు రామా ....................... 62
వనమాలి నా హృదయమున........................................ 70
శ్రీ వేంకటేశ్వర స్తోత్రం ............................................ 72
గౌరి నోము ................................................................ 73
నవగ్రహాల పాట .......................................................... 75
శ్రీకరంబగుచున్న శ్రీలక్ష్మితులసి.................................. 80
శ్రీరామ జయ రామ..................................................... 94
కృష్ణ హరే ముద్దు కృష్ణహరే ....................................... 97
శ్రీదేవిని పూజింతము .............................................. 99
చందన కైంకర్యం ..................................................... 100
ఆరగించవయ్యా మా అయ్యా కేశవ ............................. 103
సత్యనారాయణ స్వామికి...... ...................................... 105
ఘల్లు ఘల్లున పాదగజ్జె లందే మ్రోయ ......................... 107
రామ రామ యని ....................................................... 111

# ఏడుకొండలవాడ

## శంకరాభరణ స్వరాలు - ఆదితాళం

(1) , , , , । , , - , , । , , , , । , , - గ గ ॥

ఏ డు ॥

రి గ - మ గ । రి గ - మ గ । రి గ - మ గ । రి స - సా ॥

కొం డ ల । వా - డా - । వెం క ట । ర మ ణా ॥

రీ , గ రీ , స ని రి స ని । ధా - , , । , , ధ ని ॥

శ్రీ ని వా ష రా - - । రా -- । --- ఓ - ॥

సా , స । రి స - గ రి సా । సా - , , । , , - , , ॥

వెం - క । టే ------------ । శా ---------- । ---------------- ॥

(2) , ప - ప మ । గ గ - మ రి । గ మ - ద ప । ప ద - స ని ।

రం గ నా । - య కు ని । గు డి దా - । కా ---- ।

, ద ద ని దీ । ప ద పా - మ గ । గ మ - ని ద । పా ; ।

న డ చీ । పో --- వ ద్దు । వ ం ట రి । గా - ।

, ద - ద ప । దని దప - మమ । , ప - ప మ । ప ద ప మ - గగ ।

పోయే - । దా -- రిలో । - రౌ డీ - । లు ---- న్నరు ॥

గా , ప - మ గ । రని స - స స । సా , , । , , , , ॥

నీ --- వే -- । జా - గ ర । తా --- । -- ॥

## పాట

(1) ఏడుకొండలవాడా వెంకటరమణా

శ్రీనివాస రారా ఓ వెంకటేశా !

(2) రంగనాయకుని గుడి దాకా
నడచీ పోవద్దు వంటరిగా
పోయే దారిలో రౌడీలున్నరు
నీవే జాగరతా ॥ ఏడుకొండలవాడా ॥

(3) ఇరగాలమ్మా గుడిదాకా
నడచీ పోవద్దు వంటరిగా
పోయే దారిలో తాగుబోతులు
నీవే జాగరతా ॥ ఏడుకొండలవాడా ॥

(4) గోవు గర్భము కడదాకా
నడచీ పోవద్దు వంటరిగా
పోయే దారిలో ఎలుగుబంటులు
నీవే జాగరతా ॥ ఏడుకొండలవాడా ॥

(5) ఎగువ తిరుపతి కడదాకా
నడచీ పోవద్దు వంటరిగా
పోయే దారిలో దొంగలున్నారు
నీవే జాగరతా ॥ ఏడుకొండలవాడా ॥

# బోనాల పండుగ

## మీఅమ్మ మీఅయ్య గైరమ్మా

## మోహన స్వరాలు - ఝంపెతాళం

గ ప గ ప గ । రి రీ , స । రి గ గా , । గ రి రీ , ।

మీ - య - మ్మ । మీ య య్య । గై - ర - । మ్మా --

స రి సా రి । గ ప గా రి । రి స సా స । సా సా , ॥

ఏ - మే మి । వ - ర్ణా లు । గై - ర - । మ్మా -- ॥

### పాట

మీయమ్మ మీయయ్య గైరమ్మా
ఏమేమి వర్ణాలు గైరమ్మా
ఏమేమి వర్ణాలు గైరమ్మా
అడగా సూడండి గైరమ్మా
ఉడుకుడుకు పప్పాల్లు గైరమ్మా
బెల్లా పచ్చుల్లు గైరమ్మా
దాకున్న పెరుగుల్లో గైరమ్మా
దబ్బా ఊటల్లు గైరమ్మా
నిలుసున్న పెరుగుల్లో గైరమ్మా
నిమ్మా ఊటల్లు గైరమ్మా
పొద్దున్న తీసేరు గైరమ్మా
తెల్లావు పాలు గైరమ్మా

సందెకాడ తీసేరు గైరమ్మా
ఆపాలు ఈపాలు గైరమ్మా
గుందన పడపోసి గైరమ్మా
మేగ్గాలి తెడ్డెట్టి గైరమ్మా
మెతికే సూసేరు గైరమ్మా
దోదరి జిచ్చిలతో గైరమ్మా
జల్లిం గొంచారు గైరమ్మా
అయన్ని వండించి గైరమ్మా
దొంతిపై పెట్టి గైరమ్మా
శ్రీరాము తోట్లోది గైరమ్మా - అది
ఒక సింతకాయ గైరమ్మా
భీముడ తోట్లోది గైరమ్మా - ఒక
బీరకాయ గైరమ్మా
కాముడ తోట్లోది గైరమ్మా - ఒక
కాకరకాయ గైరమ్మా
సీతమ్మ తోట్లోది గైరమ్మా - ఒక
సిక్కుడు కాయ గైరమ్మా
ఆకాయ ఈకాయ గైరమ్మా
మూలను పడబోసి గైరమ్మా
ముచ్చికలు తీయించి గైరమ్మ
మూలను పడబోసి గైరమ్మ
పైతొక్క తీయించి గైరమ్మ

పైన పోయించి గైరమ్మ
కమ్మర కత్తెలతో గైరమ్మా
కాయ ఒద్దించి గైరమ్మా
మేదర చేటల్లో గైరమ్మా
మెంతి తాలించి గైరమ్మా
కుమ్మర దాకల్లో గైరమ్మా
కూరా వండించి గైరమ్మా
అయ్యన్ని వండించి గైరమ్మా
ఒక దొంతిపై పెట్టి గైరమ్మా
ఆచ్చావు పేడ తెచ్చి గైరమ్మా
అయినింటి అలికీ గైరమ్మా
ముత్యాల ముగ్గులూ గైరమ్మా
ఆయనింట పెట్టీ గైరమ్మా
ఆరి మూళ్లరిటాకు గైరమ్మా
ఆయినింట వేసి గైరమ్మా
దొంతిమీ బోనాలు గైరమ్మా
కిందకీ దింపి గైరమ్మా
వడ్డింపు చేసేరు గైరమ్మా
మంచి బోనాలు నీకమ్మ గైరమ్మ
బోంచేయి బోనాలు  గైరమ్మా
బొజ్జల్లా పొడుగు  గైరమ్మా
మా ఇల్ల బోంచేసి గైరమ్మ

మమ్ముల రచ్చించు గైరమ్మ
మా పైట చెంగు గైరమ్మ
పసుపు చేయమ్మ గైరమ్మ
ఐదోతనమూ గైరమ్మా
మాకూ ఇయ్యమ్మ గైరమ్మ
పాడీ పంటలు గైరమ్మా
మాకూ ఇయ్యమ్మ గైరమ్మా
వెండి బంగారం గైరమ్మా
మాకూ పెట్టమ్మా గైరమ్మా
పణ్ణెండు నెలలాకి గైరమ్మ
నీ నోము నోతాము గైరమ్మ
నీ నోము నోతాము గైరమ్మ
నిన్నెత్తి మోతాము గైరమ్మ
బోంచేయి బోనాలు గైరమ్మ
బొజ్జల్లా పాడుగు గైరమ్మ
మా ఇల్ల బోంచేసి గైరమ్మ
మమ్ముల రక్షించు గైరమ్మ
అగరత్తు పుల్లలతో గైరమ్మ
నీకూ ఆరతి గైరమ్మ
ఆరతి కప్పురము గైరమ్మ
నీకూ ఆరతి గైరమ్మా ॥

# కాళికాదేవి మా అమ్మ జననీ

## మాయామాళవగౌళ స్వరాలు - ఆదితాళం

పా ప మ । గ మ గ రి । సా ధా । స స సా స రి

కా ళికా - । దే వి మా - । అ మ్మా । జ న నీమహం

గ మ ప మ । గ మ గ రి । సా సా । , , , ,

కా ళి కా - । దే వి మా - । అ మ్మా । ------- ॥

చరణం (1) :-

స మ మా మ , మ మా । రి మ మామ । మ మ ప మ ।

మే - లూ మే లు ము । త్యా ల కు । లు కు లు -

గ గ మ గ । రి రి స స । స సా స । స రి గా ।

మె డ లోహా । - ర ము లు । ముక్కూపు । ల్ల - లూ

గ గ మ ప మ । గా , మ గా , రి । స స స స । రి సా , , , ॥

చె వు ల గె ం । టీ లు నీ - । కి చ్చె దన । - మ్మా -- ।

స రి మ మ । మ మ ప మ । గ మ గ రి । స రిగ గ ॥

అ ం త రం । - గ ము న । వే డి తి । నీ - దయ ।

## పాట

పల్లవి కాళికాదేవి మా అమ్మ జననీ ! మహం
కాళికాదేవి మా అమ్మ జననీ

చరణం (1) మేలు మేలు ముత్యాల కులుకులు
మెడలో హారములు ముక్కుపుల్లలూ
చెవుల గెంటీలు నీ కిచ్చెదనమ్మా
అంతరంగమున వేడితి నీ దయ ॥

(2) అంగనామణులు ఎంతెంతో సోద్య
బంతి పూలు బంతులాడగను
ఇంతలో నిను వేడితిని
కొంత కాలమైన నీ దయరాదా ॥

(3) గండ దీపాలు, చూడగ మాకు
మెండు దీపాలు నిండాయె మాకు
పసుపు, కుంకుమ, బుక్క, నీ
కిచ్చితిమమ్మ ఓ కాళికమ్మ ॥

(4) అందముగా నేడు ఆరూరి
పురమందిర కేశవుడు
అందడింద అరవిందలోచన
నందు చెంది ఆనందము నాడితి ॥

# పూజలు

# పూజ

## పూజసేయరే శ్రీహరికి

### కేదారరాగం - మిశ్రచాపు తాళం

పల్లవి :-

, సా - సా రి ప । ప ప మ గా - గ స స రి ।

పూ జా సే - । య రే ----- శ్రీ - హరి ।

రి గ రి గా స - గ మ ప ద పా । మ గ రి - గ రి స స ॥

కీ -------- పు - ణ్యా ం । గ న లు । పురుషులు ॥

అనుపల్లవి :-

పా ప - మ గ మా । ప ద ని - సా సా ।

వా రి జా - క్షు । న కు - మ ల్లై ।

సా రి - స ని ద ప । ప మగా , రి - స రి సా స స ॥

జా - జి - స ం । పె ం -- గ పు --- వ్వు ల ॥

చరణం :-

ప ప ప - మ గ గ మ । ప ద ని సా సా ।

అ డు గు ల కు ను - । మ డు గు లొ త్తి ।

గ గ రి - రీ స స । స ద ని - సా , ,

అ - ర్ఘ్య పా ద్య ము । లొ స ం గీ ---

ప ద రి - సా స రి । సా ని - ద ద పా

షో - డ శో - ప । చా ర ము ---

గ మ ప ద పా - ప మ గా మ గ రీ । స రి స - స ని ధ ని పా ॥

శో -- -- భి -- ల్లా -- । స హ స్ర నా -- -- మా ॥

## పాట

పల్లవి: పూజసేయరె శ్రీహరికి
పుణ్యాంగనలు పురుషులు ॥పూజ సేయరే॥

అనుపల్లవి : వారి జాక్షునకు మల్లె,
జాజి, సంపెంగ పువ్వుల ॥పూజ సేయరే॥

చరణం (1) అడుగులకును మడుగు లొత్తి
అర్ఘ్య పాద్యము లొసంగి
షోడ శోప చారము
శోభిల్ల సహస్రనామ ॥పూజ సేయరే॥

(2) కెంపుల చాయకు మిగుల యింపైన
మందార పువ్వులతో,
చంపక చేమంతి విరుల సొంపుతో
మన స్వామి కిపుడు ॥పూజ సేయరే॥

(3) ఎలమితో శ్రీఘుండిపుర
నిలయుడైన కేశవునకు
తులసి దళములతో మీరు
తృప్తి దీరగాను ఇపుడు ॥పూజ సేయరే॥

(4) రామ దాసురాల నేలె
రక్షకునకు మీరు ఇప్పుడు
తామర కుసుమములచే
ప్రేమ మీరగాను వేగ ॥పూజ సేయరే॥

# కామేశ్వరి నోము

ఆడంగా పాడంగా మాయింట వేలసె

హరికాంభోజ స్వరాలు - తాళం లేకుండా పాడాలి

ప̣ా ప̣ా సా సా సా సా

ఆ డం గా పా డం గా

రీ గా మ గ రి స సా స స రి రి స రి గా

మా యి ం - టా ---- వె ల సే - -------

రీ , రి రీ రీ రీ గ మ గా స రి

ఆ ది ల క్ష్మి కా మే --- శ్వ రి

గ గ గా మ గ రి స సా , సా ,

కొ ల నా ---- డ - ర మ్మా

సా రీ , , రి గా రి స స సా

మా వా ------ డు పా ల కొ ల నూ ॥

## పాట

ఆడంగా పాడంగా

మాయింట వెలసే

ఆదిలక్ష్మి కామేశ్వరి

కొలనాడ రమ్మా

॥మా వాడు పాలకొలనూ ॥

కామేశ్వరి అక్కల్లూ
ఏమీ కోరారూ
సన్నబియ్యం చాయపప్పు
చాలా కోరారూ

॥మా వాడు పాలకొలనూ ॥

కామేశ్వరి అక్కల్లూ
ఏమీ కోరారూ
ఇంటింట ఐదోతనం
చాలా కోరారూ

॥మా వాడు పాలకొలనూ ॥

ఐదుమానికల బియ్యమ్ము
బాగొప్పా దంచీ
బ్రాహ్మడికి ఓముద్ద
వాయన మిచ్చి

॥మా వాడు పాలకొలనూ ॥

ఎత్తరమ్మా ఈ కొలను
ఏడువేలు చేయా
దించరమ్మా ఈ కొలను
పదివేలు చేయా

॥మా వాడు పాలకొలనూ ॥

ముట్టరమ్మా ఈ కొలను
మూడువేలు చేయా
పట్టరమ్మా ఈ కొలను
పదివేలు చేయా

దించరమ్మా ఈ కొలను
దీర్ఘాయువు చేయ ॥

## శ్రావణ మంగళవారం పూజపాట

### మధ్యమావతిరాగం - ఝంపెతాళం

రి మ రీ మ - పా ప పా । పా ప ప మ - రీ స స స

ఈ శ్వ రా - పు త్రు న కు । గ జా - వ తా రు న కు

ని̣ ని̣ ని̣ - సా రి రి మ । పా మ మ మ - మా , , , ॥

పా ర్వ తీ తన యున కు । జ య మంగ ళం --------- ॥

## పాట

ఈశ్వర పుత్రునకు; గజావతారునకు,

పార్వతీ తనయునకు, జయమంగళం ॥

వాక్కు శుద్ధి నిచ్చు శారదాంబను మిగుల

భక్తితోను నేను సన్నుతింతూ ॥

రి ప పా మ - రి స సా స । ని̣ స రి స స - సా , , ,

జ య మం గ ళ ం ని త్య । శు భ మ ం గ - ళం -- ॥

మంగళగౌరి కథా - మహి మీద వెలసినా

పాట గావించెదా భక్తితోనూ ॥

మహి మీద ఒక రాజ సంతానము లేక

సౌభాగ్య పదవితో వెల్గుచుండె

జయమంగళం నిత్య శుభమంగళం ॥

పరమేశ్వరుడు తనయాత్మలో హర్షించి
ఇహ పరాదులు వారి కిత్తమనుచు
లింగంబు తానొక్క జంగమాకారమై
గురు ధర్మ ఘోరాండ మనుచు వచ్చె
జయమంగళం నిత్య శుభమంగళం ॥

మేడ మీద నుంచి దిగివచ్చి యా సతి
బంగారు పళ్లెముతొ నాణెముగను
పణతి రాగా చూచి, పరమేశ్వరుడు తాను
నిమిషంబు నిలవక పోయెనపుడు
జయమంగళం నిత్య శుభమంగళం ॥

ఇదియేమి చోద్యమో యెరుగవలెనని
మరుదినము నాటికి ముందుగాను,
మరుగు చోటున యపుడు కాచుకొని యుండగా
గంటలు మ్రోగుచు వచ్చె శివుడూను
వచ్చిన జంగాని పోనీక పట్టుకొని
ఇదియేమి కారణము అని యడిగెను
పుత్ర పౌత్రులు లేరు మీ చేత భిక్షమ్ము
హర హర అంట రాదని బల్కెను
జయమంగళం నిత్య శుభమంగళం ॥

మాకేమి గతియనుచు సతిపతులు ఇద్దరును
సాష్టాంగ మొనరించిరి శివునికి
పరమేశ్వరుని గూర్చి తపస్సు చేయమని

ఆనతిచ్చి పోయె ఆ జంగము ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

సతీపతులిద్దరును రాజ్యమును విడిచి,
పరమేశ్వరుని గూర్చి తప మ్మొనరించగా
వారి భక్తికి మెచ్చి పరమేశ్వరుండూ
ప్రత్యక్షమయ్యెను వారికపుడూ ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

ఇచ్చితిని ఒక వరము మెచ్చితి తపమ్మనుచు
స్త్రీ జన్మమా లేక పురుష జన్మమా?
ధర్మవతి యైనట్టి పుణ్యవతి నిత్తునా?
పదహారువత్సరాల సుతునిత్తునా?
జయమంగళం నిత్య శుభమంగళం ॥

సతిపతులిద్దరు సంప్రదింపులను జరిపి
పరమేశ్వరునితోను భాషించిరపుడూ
ధర్మవతి యైనను, తనయ, మాకొద్దు
దయచేయు తనయునే పుణ్యముండూ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

ఊరి పొలిమేరలో కాళికా గుడి వెనుక
చూతవృక్షమునందు ఫలమున్నాది
ఆ ఫలము తెచ్చుకొని భుజియింపుడని పలికి
అదృశ్యుడయ్యెను ఆ దేవుడూ ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

ఆనందమున రాజు ఆ వృక్షమెక్కెను
ఫలములన్నియు కోసి మూటకట్టె
పణతి ముందరపెట్టి విప్పి చూడగానే
ఒక్కఫలమై అందు కానవచ్చె
జయమంగళం నిత్య శుభమంగళం ॥

ఈశ్వరుడు ఇచ్చినా ఫలప్రాప్తియింతే
అధికఫల మొచ్చునా అతివ మనకూ
అంచు భుజియించగ అతివ గర్భము దాల్చె
నవమాసములు నిండె నాతికడుపు
సూర్యతేజమ్ముతో వొప్పేటి తనయునికి
నారాయణ యని నామమిడిరి ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

రాకుమారునకు పలు రమణులందరు గూడి
ఉగ్గులా బెట్టిరి ముచ్చటగనూ
శిరసంటి నీళ్లోసి దిష్టిచుక్కా పెట్టి
తొట్టిలోపెట్టి జోలల్లు పాడిరి
జయమంగళం నిత్య శుభమంగళం ॥

బాలప్రాయమునాడు బాలతొడుగులు తొడిగి
ఆటప్రాయంబునా ఆట జూచి,
నాటపెంచిన వాని నూటపెంచినట్టు
కాశియాత్రకు చాల ధనముకట్టి
జయమంగళం నిత్య శుభమంగళం ॥

కాశికి పోదామంచు ఘనముతో యిద్దరూ
కాశి పట్టణానికే వచ్చిరపుడు
త్రోవనొక వనమున సతి చాల బడలిక గొన
పరమేశ్వరాజ్ఞచే నిలచిరపుడు ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

శ్రావణామాసమున భౌమ వాసరమున
మంగళగౌరినూ పూజింతురూ
కలువపూవులు కోయ అంగనలు రాగా
రాకుమారిత వచ్చె రమణుల వెంట ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

పుణ్యాంగనలెల్ల పువ్వులు కోసుకురాగ
సంబరపడి రాజు నడుమా నిలచెను
సత్యవతికన్న మాంగల్యావతి యని
చెరగు ముడివేసుకొని శీఘ్రముగను ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

ఆ రాత్రి-నగరులో వధూవరు లిరువురూ
తోటలోను బసచేసి వుండంగను
అక్కడికి తక్షణమే రాజదంపతులు వచ్చి
మధుపర్కములు కట్టబెట్టిరపుడూ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

తా చదువు శాస్త్రాలు అన్నియును గావించి
లాజహోమము వేల్చె రమణితోను

అగ్నిసాక్షిగ పెండ్లి ఆడినా సతిగూడి
సప్తఋషులకు మ్రొక్కె సంభ్రమముగనూ ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

వధూవరుల నిద్దరి ఒప్పుతో బువ్వంబు
చేయించి రచ్చోట శీఘ్రముగనూ
రాజులందరు తాము రమ్యముగ భుజియించి
కరములు కడుక్కొని గద్దెనుండే ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

చిత్తరువు వ్రాసినా చవికు లోపలనుంచి
పట్టెమంచము వాల్చి పరువు పరచి
కస్తూరి పునుగు జవ్వాజి మొదలగు దెచ్చి
ఒప్పుతో నిలిపిరీ వధూవరులకు ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

గిన్నెలలో పాలు చక్కెర తేనియు
ఘృతములు ఆరగించగ బెట్టిరీ
కర్పూర బాగాలు పచ్చల చెంబుతో
పన్నీరు తెప్పించి ఉంచి రపుడూ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

దంపుతులిద్దరూ యింపుతో భుజియించి
సంతోషముగను తాంబూల మొసగి
సతి తొడమీదను పాదమానిచ్చి, గిన్నె
భక్తితో ఉంచెను గుర్తుగానూ ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

తూగుటుయ్యాలపై దంపతులిద్దరు
శయనించి నిద్రలూ సేయగానె
కాలమృత్యువువచ్చి కాలసర్పంబయి
బాలుని కరవంగ జొచ్చె నపుడూ ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

మంగళ గౌరమ్మ మగువ స్వప్నమందు
నీ పతికిని గండ సమయమిది
మాంగల్యవతి నిద్ర శీఘ్రముగ మేల్కొని
కనులు బాగుగ తెరచి కలయజూచి
కృష్ణసర్పము జూచి కిలకిల నవ్వుచూ
సౌవర్ణ కలశము తెచ్చి యుంచె ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

బాల భక్తికి మెచ్చి నాగేంద్రుడప్పుడూ
కలశంబులో ప్రవేసించె తాను
చుట్ట చుట్టుకు అతను పవళించియుండ
ప్రదక్షిణలు తాజేసి మ్రొక్కి నిలచె ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

ముత్యాలు కూర్చిన రవికె తాను విడచి
వాశెనా కట్టుకుని యెదుట నిలచె
పతి ప్రాణమెత్తుకుని పంకజాక్షి తాను
తిరిగి శయనించి కడు నిద్రపోయె ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

అరుణోదయంవేళ ఆ రాజు మేల్కొని
నేటి గండము మనకు గడచె నిపుడు
ఎవ్వరితొ చెప్పక ఇద్దరు తర్లిరీ
కాశికి చేరిరి శీఘ్రముగను
జయమంగళం నిత్య శుభమంగళం ॥

తెల్లవారగానె ఎల్లప్రజలూ లేచి
పన్నీరు చిల్కిరీ, మగ్గులు పెట్టిరీ
రత్నాల గద్దెలు రమణులు ఉంచిరీ
వధూవరులం చేరి నిలచిరపుడూ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

పెండ్లి కూతును లేపి సింగారములు జేసి
రత్నాల గద్దెపై వుంచగానె
తప్పక వధువరుని ముఖము తానూ చూచి
తన పతి కాడనీ తలచె నపుడూ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

లేచి మేడా మీద కూర్చుండి చింతించి
జాణ లైనట్టి ఆ సఖియ లెల్ల
నేర్పుతో నీ పతి అవునని అందరూ
తలపోసి తెలిపిరా నఖియలెల్ల
జయమంగళం నిత్య శుభమంగళం ॥

సత్యవతి ఆ కన్నె తన తండ్రిని బిలిచి
నా మాట వినుము నన్నాదరించు

నీవు సత్రము నేడు నిజముతో నడిపితే
భక్తితో తాంబూల మిత్తునేనూ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

కాశి చేరియు వారు గంగ స్నానము చేసి
కాలభైరవు దర్శనము చేసిరీ
అన్నపూర్ణను తాము అతిభక్తి వేడుకొని
విశ్వేశ్వరుని గూడ దర్శించిరీ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

మణికర్ణికాదేవి తిరువేణి దర్శించి
బిందు మాధవునీ దర్శనము చేసిరి
భగీరథుని చాలా భక్తితో వేడుకొని
తిరిగి వచ్చిరి వారు సీమ కపుడు
జయమంగళం నిత్య శుభమంగళం ॥

కాశి చేరిరి వారు గంగ స్నానము చేసి
కాశి పట్నానికే వచ్చిరపుడు
మహరాజు సత్రాన మామలు అల్లుళ్లె
తమరు గంగానుదించి నిలిచిరపుడూ ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

వచ్చిన వారిని భుజియింప దంటేను
ఒల్లమని వారితో బలికి రపుడు
స్వయంపాక మందుకొని యిద్దరూ భుజియించి
నిలచిరీ నిమ్మలా నీడలోనూ

కర్పూర బాగాలు కాంత తానిచ్చెనూ
అక్కడికి వేంచెసె అందునుండీ
కాశి వాసుల కెల్ల కర్పూర బాగాలు
వల్లనని వారితో పలికి రపుడు

అరదేసి పరదేసి రాజులూ విప్రులూ
భుజియించి తాంబూల మందుకొనగా
మీరేల వొల్లరని పరిచారకులు వారి
తోడుక పోయిరీ రాజుకడకూ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

రారాజు సముఖమున రమణి తాకూర్చుండి
నాథుడు వచ్చేటి రాక జూచి
తానును మనంబున చాలా సంతోషించి
తాంబూల మిచ్చి తా కరము బట్టె
జయమంగళం నిత్య శుభమంగళం ॥

తాంబాలము, యిచ్చి కరము తాను బట్టి
ఆనంద బాష్పములు కురిపించెను
ధన్యురాలనయితి, దరిచేరితిని నేను
రాజుకు ముద్దుల కూతురు నైతిని
జయమంగళం నిత్య శుభమంగళం ॥

ఇదియేమి చోద్యమో వెరగు పడి చూచుచు
ఆశ్చర్యపడి రాజు అడగగానె
నీ గుర్తులు గలవు నీలవర్ణుడ నీవు

సత్యముగ దెల్పుమీ వృత్తాంతము
జయమంగళం నిత్య శుభమంగళం ॥

కాశి పోదామనుచు కాంతతో నిద్దరము
నిలచి తోటాలోనె వుండంగను
అక్కడికి వేంచేసి నన్నింక నిమిషమున
మధుపర్క మిచ్చి కల్యాణ మందె
జయమంగళం నిత్య శుభమంగళం ॥

పణతి నా తొడమీద పాదంబు యా గిన్నె
గుత్తుగా నిలచెను గురుతు గాను
సువర్ణ కలశము దెచ్చి దేదీప్యమానమై

వెలుగుచుండె నని తా బుజ్జ గింపుచు
వానికి మెడ కంఠమాల వేసె
ఆకాశ మంతాను పందిళ్లుగా వేసి

భూయి యంతయు అరుగుగా వేసెను
తోరణములు గట్టి నగరు శృంగారించి
కల్యాణ వేడుకల గావించిరీ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

గోదానము చేసి భూదానమూ చేసి
స్వర్ణదానము చేసి సొంపుతోను
అశ్వదానము చేసి గజదానము చేసి
కన్యాదానము చేసి ఘనము గానూ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

ఆ రాత్రి నగరులో అన్య వధూవరులు
తల్లి తండ్రాదులను తలచుకొనెనూ
అని బుజ్జగింపుచూ మామతో అల్లుడు
శీఘ్రముగ సీమకు వెళ్ల వలెనూ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

ముద్దుకూతురు వచ్చె ముత్యాల పల్లకి
పచ్చల పల్లకి భాగీరథికి
కోటి వేలు చేయు ఉత్తమాశ్వము నిచ్చి
అల్లునీ కూతురిని అంపించెనూ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

తెలసిన ఫలమెల్ల గ్రక్కున వెడలెను
భక్తితో గూడని బాలుడనూ
గంగను ముందర నుంచుకొని తనసీమ
చేరి తన క్షేమములు చెప్పంపెనూ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

తనతోటి జనమెల్ల తక్షణం వెడలగా
భక్తిని బాలు డొచ్చె ననుచూ
పుత్రుడని చెప్పగా నుత్సాహము చొంది
ఆలింగనము చేసి అతివతోను
జయమంగళం నిత్య శుభమంగళం ॥

ఏమి నోము నోచి తేవ్రతము చేసితి
పుత్ర భిక్షం బెట్టే పుణ్యశాలీ

సత్యము తప్పక మాంగల్యములు గల
మంగళ గౌరినీ పూజించితి
జయమంగళం నిత్య శుభమంగళం ॥

భాగీరథీ చాలా భక్తితో పూజిస్తీ
మీ వంటి అత్తమామలు కలుగును
ఎక్కువ రాజ్యము, మిక్కిలి సంపద
తరగని అయిదు సాధన సౌఖ్యము
ఎప్పుడు పూజిస్తె మాంగల్యములు గలవు
మంగళ గౌరిని పూజిస్తినీ
ఈ కథ పాట పాడిన వారికి
విన్నవారికి నయిన విభవంబును
ఇష్ట సంపదలిచ్చు ఈ రాజ్యపదవిచ్చు
సత్ఫలం బిచ్చు సర్వేశు రాణి
జయమంగళం నిత్య శుభమంగళం ॥

# శ్రావణ శుక్రవారం నోము పాట

## శ్రావణ మంగళవారం పాట వరుసవలె

కైలాసగిరిలోన కల్పవృక్షము క్రింద
ప్రమథాది గణములూ కొలువగానూ
పార్వతీపరమేశ్వర్లు బాగుగా కూర్చుండ
పరమేశ్వరుని యడిగె పార్వతపుడు ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

ఏ వ్రతము సంపదలు ఎలమితోడుత నిచ్చు
ఏ వ్రతము కామి తార్థము లొసంగు
ఏ వ్రతము పుత్ర పౌత్రాభి వృద్ధి నొసంగు
అనుచు పార్వతి ఆ హరు నడిగెను ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

కుండిన మనియేటి పట్నంబు లోపల
చారుమతి అనియెడి చేడెగలదు
అత్తమామల సేవ అతి భక్తితో చేసి
పతిభక్తి గలిగుండు భాగ్యశాలీ ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

వనిత స్వప్నమందు వరలక్ష్మి తాబోయి
చారుమతి లెమ్మని చేతితో చరిచే

చరిచి నప్పుడు లేచి తల్లి మీ రెవ్వరని
నమస్కరించె పల్కె నలినాక్షితో ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

వరలక్ష్మిని నేను వరములు యిచ్చేను
మేల్కొనవె చారుమతి గొబ్బుగాను
కొలిచె నప్పుడు మెచ్చి కోరిన రాజ్యముల్
వర మప్పుడిచ్చేటి వరలక్ష్మిని
జయమంగళం నిత్య శుభమంగళం ॥

ఏ విధంబున పూజ సేయవలయు ననుచు
చారుమతి అడిగెను శ్రావ్యముగను
ఏ మాసంబున ఏ పక్షంబున
ఏ వారము నాడు ఏ ప్రొద్దునా?
జయమంగళం నిత్య శుభమంగళం ॥

శ్రావణ మాసాన శుక్ల పక్షమునందు
శుక్రవారమునాడు మునిమాపునా
పంచ పల్లవములు దెచ్చి బాగుగా తను నిల్పి
సువర్ణ కలశమున శోభితముగ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

చారుమతి లేచి ఆ శయ్యపై కూర్చుండి
బంధువుల పిలిపించి బాగుగాను

స్వప్నమున శ్రీమహాలక్ష్మి చక్కగ వచ్చి
కొల్వమని పల్కెనూ కాంతలార
జయమంగళం నిత్య శుభమంగళం ॥

ఏ విధంబున పూజ సేయవలె నున్నదో
బంధువులు అడిగిరి ప్రేమతోను
ఏ మాసంబున ఏ పక్షంబున
ఏ వారమునాడు ఏ ప్రొద్దునా ? ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

శ్రావణ మాసాన శుక్ల పక్షమందు
శుక్రవారమునాడు ముని మాపునా
పంచ కల్వాలు దెచ్చి బాగుగా తను నిల్పి
భక్తితో పూజించుమని చెప్పెనూ ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

అపుడు శ్రావణ మాస మందముగ వచ్చెనని
భక్తితో పట్నము నలంకరించె
వన్నె తోరణాలు సున్నమూ జాజులూ
చెన్నుగా నగరు శృంగారింతురు
జయమంగళం నిత్య శుభమంగళం ॥

వరలక్ష్మి నోమనుచు వనితలు అందరూ
పసుపాడి పట్టు పుట్టములు కట్టి

పూర్ణంపు కుడుములూ పాయసాన్నములు
అవశ్యముగ నైవేద్యమును పెడుదురు
జయమంగళం నిత్య శుభమంగళం ॥

కండె - మండిగంద్రలు గుండిగల దండిగ
ఎంచి యొండిన కుడుములు ఘన వడలును
దండిగా ఫల్యాలు ఖర్జూర ఫలములూ
ఇడి వేగ నైవేద్యములు పెడుదురూ ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

నిండు బిందెలలోను నిర్మల ఉదకము
పుండరీకాక్షులకు వారు పోసి
తొమ్మిది పోగులా తోర మొప్పంగ పోసి
తల్లికి కడుదురూ సంభ్రమమున ॥
జయమంగళం నిత్య శుభమంగళం ॥

వేద విదుడైనట్టి విప్రుని పిలిచి
గంధ మక్షత లిచ్చి కాళ్లు కడిగి
తొమ్మిది పిండివంటల తోర మొప్పగజేసి
భక్తి బ్రాహ్మణునకు పాయసం బెట్టీ
జయమంగళం నిత్య శుభమంగళం ॥

# వరలక్ష్మి పూజ

## ఒకసారి మాఇంటికి వచ్చి చూడవే వరలక్ష్మి

**శంకరాభరణ - మిశ్రచాపు**

పల్లవి :-

, స స స గా రి రి గా మ । ప మ గ రి స స స

ఒ క్క సా - - -------- రి । మా - - ఇ ం టి కి

గా మ పా ద ప మ గ । రీ గ మ గా రి స సా

వ చ్చి చూ ----- డ వె । వ ర ------ ల - క్ష్మి

అనుపల్లవి :-

గ గ మ పా పా । ప స ని ద ప పా

మ్రొ - క్కె దా నా । కో - ర్కె దీ - ర్చు

రీ గ మ ద పా మ గ । గ గ రి మ మ గ రి సా

మో - హ - న - । కృ ష్ణుని రా ----------- ణీ ॥

చరణం :-

పా ప ప మ గ గ మ । ప ద ని సా సా

ప చ్చ ట ---- తో - । ర ణ మె క ట్టి

సా స గ రి స స । ని ద ని సా సా

వం - ది ట ము - । గ్గు లు - పె ట్టి

దా ద ద రి స రి । ని స ని ద ద పా

ప చ్చ మ ణి పీ - । ఠా మ ం దు ం చి

ప స ని ద ద ప ప । రి గ ద ప ప మ గా గ రి స స ॥

ప రు గు ప రు గు న । పి లువ - వ -- చ్చి --- తి ॥

## పాట

ఒక్కసారి మా ఇంటికి
వచ్చి చూడవే వరలక్ష్మి

అనుపల్లవి : మ్రొక్కెద నా కోర్కె దీర్చు
మోహన కృష్ణుని రాణి ॥

చరణం (1) పచ్చట తోరణమె కట్టి
పందిట ముగ్గులు పెట్టి
పచ్చమణి పీఠమందుంచి
పరుగు పరుగున పిలువ వచ్చితి ॥ ఒక్కసారి ॥

(2) అర్ఘ్యము పాద్యము లిచ్చి
అమ్మరొ నిను ధ్యానము చేసి
భాగ్య వినుతే మాదు గృహము
పావనము జేయుటకును ॥ ఒక్కసారి ॥

(3) కుసుమశరుని కన్నతల్లి
కుంకుమ పుష్ప సుగంధ
పసుపుల పూజింతునమ్మ
పాదములె భక్తితొ నేడు ॥ ఒక్కసారి ॥

(4) పానకము వడపప్పు
దధికృతము సూపములతో

పాయసాన్న భక్ష్యములాను
విందు బెట్ట వచ్చితి నమ్మ ॥ ఒక్కసారి ॥

(5) రాట్నమున నూలుదీసి
రమణిరో నే పోగులు పోసి
పెట్లు గళ్లు వేసి వేసి
పెట్టితి పుటంబు నీకై ॥ ఒక్కసారి ॥

(6) రత్నములు ఆభరణములు
రమణిరో నీకై తెచ్చితి
పచ్చని పట్టు వస్త్రములు
పద్మలోచన గైకొన వమ్మా ॥ ఒక్కసారి ॥

(7) పంచభక్ష్య పరమాన్నములు
పళ్లెరమున ఉంచినాను
అమ్మరో నీ వారగించి
ఐదవతన మీయవమ్మా ॥ ఒక్కసారి ॥

(8) లోకమాతా పూజలు గైకొని
పాపములు హరియించు మమ్మా
పాలకడలి తనయా మాకు
భాగ్యములను ఇచ్చుటకును ॥ ఒక్కసారి ॥

# నాగుల చవితి పూజ

## (పల్లెల్లో నాగపూజ)

### పున్నాగవరాళి స్వరాలు - ఝంపెతాళం

సా రి గ రి । రి స సా స

వొ ట్టి కుం । టా - లో న

స రి గ రి రి । రి స సా స

నీ - ళ్లిం డి । పా - యే నె

ని̣ ని̣ ని̣ । ని̣ స సా̣

వో నా గు । ల - య్యా

ని̣ ని̣ ని̣ । ని̣ స సా , ॥

నీ యంద । మే - మో

## పాట

వొట్టి కుంటాలోన వో నాగులయ్యా
నీళ్లిండి పాయ నే నీ యందమేమో
పుట్టలోకి పోవయ్య పూజ గొనవయ్యా
పుట్టుండే బాలుణికి పూజ గొనవయ్య

ఊరూరి కొకబాయి నాగుల్ల బాయి
బాయి బాయికి చుట్టు అశ్వత్థ పరుగూ
బంగారి మీసాలు బంగారి పడిగ
అమరెనే అరుగులో జమట నాగుల్లు

ఏడాది కొకదినము నాగుల్ల దినము
నూపిండి ముద్దల్లు నూలు పోగుల్లూ
సలిమిండి ముద్దల్లు సదు నానబాలు
పుట్టలో నాగులయ్య పూజ గొనవయ్య ।

# తులసి గోవింద నామాలు

## భక్తితో తులసికి

చ. రి, కైని, కాని - ఖండచాపు

ప రి రీ స । స స స సా

భ క్తి తో - । తు ల సి కీ

నీ నీ ని । సా రీ రి

గో విం దా । - రా మ

పా నీ ని । నీ నీ స

పా దు అ యి । నా జే తు

రీ స సా ।; , , ,

గో విందా । ------ ॥

## పాట

భక్తితో తులసికి - గోవిందారామ
పాదు అయినాజేతు - గోవిందా ॥

కృష్ణ తులసమ్మకు - గోవిందారామ
మ్రొక్కు అయినాసేతు - గోవిందా ॥

నిత్య ఉదకమ్ములు - గోవిందారామ
నిమ్మళంగా బోతు - గోవిందా ॥

భాగీరథీ నీరు - గోవిందారామ
పైడి బిందెల బోతు - గోవిందా ॥

పాదములు గడిగియు - గోవిందారామ
పైజల్లు కొందును - గోవిందా ॥

కంచు కొప్పెర్లతో - గోవిందారామ
కాశి ఉదకం బోతు - గోవిందా ॥

విరివిగల కొమ్మలతో - గోవిందారామ
విస్తీర్ణమై యుండు - గోవిందా ॥

కడచరి కొమ్మకు - గోవిందారామ
పరగ నైదో దళము - గోవిందా ॥

గోమయం దెచ్చియు - గోవిందారామ
బృందావనం అలికి - గోవిందా ॥

ముత్యాల ముగ్గులు - గోవిందారామ
ముదముతో, నెపెడుదు - గోవిందా ॥

వజ్రాల ముగ్గులు - గోవిందారామ
వరుసతో నెబెడుదు - గోవిందా ॥

కెంపుల ముగ్గులు - గోవిందారామ
సొంపుతో నేపెడుదు - గోవిందా ॥

పచ్చల ముగ్గులతో - గోవిందారామ
పద్మాలు నెపెడుదు - గోవిందా ॥

తామరా పద్మమ్ము - గోవిందారామ
ఏప్రొద్దు నేపెడుదు - గోవిందా ॥

అష్టదళ పద్మమ్ము - గోవిందారామ
నిష్టతో నేవుంతు - గోవిందా ॥

ఒనర చాతుర్మాస్య - గోవిందారామ
ఒక ద్వాదశీనాడు - గోవిందా ॥

ప్రజలు నీమమ్ముతో - గోవిందారామ
నిన్ను పూజించితే - గోవిందా ॥

అష్ట హారతిలోను - గోవిందారామ
అరవైవేల వత్తులేసి - గోవిందా ॥

ఏక హారతిలోను - గోవిందారామ
వెయ్యికోట్ల వత్తులేసి - గోవిందా ॥

పంచ హారతిలోను - గోవిందారామ
పదివేల వత్తులేసి - గోవిందా ॥

రాగి పళ్లెములోను - గోవిందారామ
లక్ష వత్తులువేసి - గోవిందా ॥

ఆవు నెయ్యితోను - గోవిందారామ
మహలక్ష్మికి దీపముంచి - గోవిందా ॥

సాంబ్రాణి ధూపంబు - గోవిందారామ
కదళిఫల శర్కరలు - గోవిందా ॥

అవసరంబు ఇచ్చిరి - గోవిందారామ
పాయసం బూరెలు - గోవిందా ॥

నైవేద్య మిచ్చిరి - గోవిందారామ
సిరి సంతతులతోను - గోవిందా - వారు
స్థిరముగా నుందురు - గోవిందా ॥

# గౌరి పూజ

## గౌరం గౌరమ్మా ఎవరాడి బిడ్డమ్మ

## మోహన స్వరాలు - రూపకం

ధా స స ధ ప సా । రి రి గా రి రి స రి

గౌ రం గౌ ర మ్మా । ఎ వ రా డి బి డ్డ మ్మ

రి గ రి రి గ రి రీ । రీ గ రి రి రి స రి

బ చ్చ న్ని కుంట్లో - నా । బ ం కా మ న్న మ్మా -

ధ స రి గ రి స । ధ ధ ధా , స పా

కో టా - కో ల న్నే । ఇ వ నే - మే లూ

ద స స సా, । ; ; ; ॥

కో ల న్నే --- । ------ ॥

## పాట

(1) గౌరం గౌరమ్మా ఎవరాడి బిడ్డమ్మ
బచ్చన్ని కుంట్లోన బంకా మన్నమ్మా
కోటా కోలన్నె ఇవనే మేలూ కోలన్నే ॥

(2) గౌరమ్మొచ్చిందీ గుళ్లోన గూసుంది
మాయమ్మ బోయింది సద్దసేనికీ
కోటా కోలన్నె ఇవనే మేలూ కోలన్నే ॥

(3) గౌరం బిడ్లంతా గోడకింద గూసోగ
గొల్లోళ్ల చిన్నోడు గొడుగంది నాడే
కోటా కోలన్నె ఇవనే మేలూ కోలన్నే ॥

(4) అడుగులి కీడగులికీ కోనేట్లో గులికీ
కొనేట్లా నీళ్లన్ని కుంకమై పాయే
కోటా కోలన్నె ఇవనే మేలూ కోలన్నే ॥

# తులసి పూజ

## శంకరాభరణ రాగ స్వరాలు - ఝంపెతాళం

| | | |
|---|---|---|
| గ మ పా మ | । | గ రి స సా |
| బృ ం దా - | । | వ న మ్ము లో |
| ని ద ని స స (2 2 2) | । | స స స సా ॥ |
| తు ల సి మొ ల | । | చి న దీ - ॥ |
| గ గ మ ప మ | । | గా మ గ రి స స |
| మొ ద టి మ ం | । | త్ర ము - చే - త |
| ని ద ని సా | । | స స సా ॥ |
| మొ ల క పు | । | ట్టి న దీ --- ॥ |

## పాట

బృందావనమ్ములో - తులసి మొలచినదీ
మొదటి మంత్రము చేత - మొలక పుట్టినదీ
ఆచార మనియేటి - ఆకు పుట్టినదీ
తిరుమంత్ర మనియేటి - తీగ పారిందీ
మోహంబు అనియేటి - మొగ్గ పుట్టిందీ
పుణ్యంబు అనియేటి - పూత పూసిందీ
నాద బిందని యేటి - పిందె పుట్టిందీ
కలియుగ్ర మనియేటి - కాయ కాసిందీ
పరమపద మనియేటి - పండు పండిందీ
పక్కన పల్ల జడలు - నీకు తులసమ్మా
కొమ్మలు కోటి వేలు - కొడుకులా బోలు
తెల్లనీ రేగళ్ల - తెలివైన తులసీ
నల్లనీ రేగళ్ల - నయమైన తులసీ
పచ్చనీ రేగళ్ల - ఓ పుణ్య తులసీ ॥

# బొమ్మల నోము

**దీనికి సాంప్రదాయమైన వరుసలేదు కనుక**
**తాళ బద్ధమైన వచనంగా చదువుకోవచ్చు**

కంటి కంటి
ఏం కంటి ?
చల్లమెట్ల గౌరి కంటి
సావిత్రి గౌరి కంటి ॥

చూస్తి చూస్తి
ఏం చూస్తి ?
దేవి దేవరా చూస్తి
దేవి దేవర ఏం చేస్తున్నారు ?

రత్నాలు జూదం ఆడుతున్నారు
ఎవరు ఓడారు?
ఎవరు గెల్చారు ?
అందుకు సాక్షులు ఎవరు ?

దేవి దేవరా సాక్షి
సావిత్రి గౌరమ్మ
నీ సాక్షి ఎల్లకాలం కావాలి
స్వర్గాని కెళ్లినా సవతి పోరొద్దు

మేడమీద కెళ్లినా మారు తల్లొద్దు
సావిత్రీ గౌరీదేవమ్మ తల్లీ
నీ దయ మాకు ఎల్లకాలం కావాలి
కంటి కంటి ఏం కంటి ?

# తులసి పూజ

## సురలు అసురులు గూడి

## చ. రి, శు.మ, కై.ని. - ఖండగతి

రి రి రి రి రి । రి మ రీ స

సు ర లు అ సు । రు లు గూడి

ని స రీ స । ని ని ని ని స

గి రు లె త్తి । త రు వ గా -

ప ప ప ప ని । నీ నీ స

అ మృత క ల । శా మ ం దు

రీ స సా । సా , , , ॥

ఆ ది ల । క్ష్మీ ------ ॥

## పాట

(1) సురలు అసురులు గూడి । గిరులెత్తి తరువగా
అమృత కలశమందు ఆదిలక్ష్మి ॥

అవతార రూపమై ఆదిలక్ష్మి నేడు
వరుసతో వచ్చె భూలోకమునకు
రంగైన బంగారు రాగంపు వెన్నులూ
శృంగారమైన పచ్చని దళములా ॥

నిండారు కొమ్మలా నిరతంపు వెన్నులా
చెన్నంపు కళలతో దేవి తులసి ॥
జయా జయ మంగళం నిత్యశుభ మంగళం ॥

(2) దేవతలు మును లిపుడు దేవినిని పాడగాంచి
శరణనుచు పాద పద్మములు గడగే
ఆ దేవికి అపుడు అర్ఘ్య పాద్యాలిచ్చి
పాదములు కడగె కడు భక్తితోను

సంపెంగ తైలాన చక్కగా శిరసంటి
ఇంపైన పన్నీటి జలకమార్చి
సొంపైన విరిపట్లు నెరలెత్తి కట్టుచూ
పంకజ గంధి కాభరణ మిడిరీ ॥
జయా జయ మంగళం నిత్యశుభ మంగళం ॥

(3) వాయు దేవర సతియు సురటీలు విసరగా
వేడ్కతో కొలువుండి విస్తారికి
ప్రహ్లాద, నారద, పరాశర, పుండరీక
ఏకాంబరీషుణ్ణి జూచి మునులు
అర్జునా సుభద్ర తులసి దేవిని గొలిచి
సొంపుతో శ్రీవారికి తోడాయెనూ
సీతామహాదేవి తులసి దేవిని గొల్చి
శ్రీరాము తొడలపై కూర్చుండెనూ
రుక్మిణీ దేవమ్మ తులసి దేవిని గొల్చి

కృష్ణునికి పట్టంబు రాణాయెనూ
నారద, తుంబురులు, తులసి దేవిని గొల్చి
శృంగారముగ వీణ మీటు చుంద్రి ॥
జయా జయ మంగళం నిత్యశుభ మంగళం ॥

తెల్లవారగ లేచి భక్తితో అరుగలికి
వరుసతో ముత్యాల ముగ్గులు పెట్టినా
కాంతచేతికి కంకణ సూటికముల
తల్లి నీవిస్తివట దయ తోడనూ ॥
జయా జయ మంగళం నిత్యశుభ మంగళం ॥

ఒక్కో ప్రదక్షిణమునకు ఓడు బ్రహ్మ హత్యలు
రెండో ప్రదక్షిణమునకు పోను పాపములు
మూడో ప్రదక్షిణమునకు తరగ నైదవతనము
తల్లి నీవిస్తివట దయ తోడనూ

నాల్గో ప్రదక్షిణమున యముని ఓడింతువు
చతుర్దశ చతుర్మాస శుద్ధ ఏకాదశి మొదలు
ద్వాదసి నాడు, మాపొద్దు క్షీరాబ్ధి, మగువ జరిపినా
ఏపొద్దు సంపదలు తరగ నైదవతనము
తల్లి నీవిస్తివట దయ తోడనూ ॥

## ఆదివారాల పాట

### చ. రి, కై. ని, (రెండేసి స్వరాలు) - ఖండగతి

ని̣ సా రి । రి రి ని̣ స

కై లా స । గి రి మీ ద

ని̣ ని̣ స । సా స సా ,

గం గా - । ధ రు లూ

రీ రీ రి । రీ రి స రి

పా ర్వ తి । వే డు కొ ని

ని̣ ని̣ ని̣ ని̣ । సా సా ॥

ప లి కె నో - । మా టా - ॥

### పాట

కైలాస గిరిమీద గంగాధరులూ
పార్వతి వేడుకొని పలికె నోమాట
అనిపల్కె ఈశ్వరుడు అపుడు పార్వతితో
పలికిన కథలన్ని విచిత్రమై తోచె

ఉత్తరానుని గొట్టి సుత్రాము డపుడు
బ్రహ్మహత్య దోషాన బాధపడుచుండె
బ్రహ్మ దగ్గరపోయి ప్రజ్వలించుచును
వారల తోడనె యోచనలు సేయ

అశ్వమేధము చేత అతనిని విడిపించిరి
భూతమై వెలసింది పోతు బ్రహ్మత్య
మొదటి భాగమున మేదిని ఉండు
మరి రెండు  భాగములు మానులో ఉండు

మూడో భాగము ముద మమరుచున్న
జలనిధిని ఉండుమని జననాధ పలికె
నాలుగో భాగము నెలతందముగను
కాంతల కడుండ కారణంబేమి

కాదనుచు ఈ ముట్టు కలుపుకున్నాను
సవిత్రుని పూజించవలె మాఘమాసమున
శ్రీగణాధిపతి నిను చిత్తాన దలతు
తలచి నే మొక్కాను దయయుంచు దేవ

ఈశ్వర పుత్రుండు ఏకదంతుణ్ణి
వాకుసుద్ధిగాను వరమవు డొసగె
శోభితమగుతున్న సూర్యభగవానుని
పాదముల పూజించు భమిడి పుష్పముల

పంచ నవరత్నముల మంచి పుష్పముల
భక్తితో పూజించు బాల భాస్కరుల
అచ్చ నవరత్నాలు అభరణాల
ఆదినారాయున్ని అట్టైపూజిస్తు

సకల గుణ సంపన్నుడు తా సోమయాజి
పుత్రిక లిద్దరూ పుత్రు లేడుగురూ
శృంగార పుత్రిక చిన్న కుమార్తె
అంగన ఉండెను అత్తవారింట

దూరమై పణతి కడయుండె
అమావాస్య పుర్ణిమ అతిగడియకుండ
అమావాస్య పున్నమ అంటపనిలేదు
పున్నమ నెలజేసి పణతి కడనుండు

తన తండ్రి పలుకులకు సంతోషముగను
ఉల్లాసమున పొంగె ఉప్పెర్ల గంధి
సంతోషమున పొంగె చామర్ల గంధి
తండ్రి వాక్యమునీ బట్టి తానడుపు చుండె

ఇంతికి దేహంబు వింతలై దోచె
పాపము దేహమున ప్రత్యక్షమాయె
చూడు శక్యము గాదు సుదతి దేహంబు
తండ్రి తోడుగవచ్చె తల్లి పోషించె

చెప్పిన పాపములు చెడని పనులాయే
అధిక రోగిష్టాయె ఆ సోమయాజి
పూర్వ జన్మమున పుణ్యములు చేసి
బాల భాస్కరులకు పరమ భక్తుండు

వచ్చి సూర్య భగవానునికి వందనం చేసి
చెప్పి వృత్తాంతము శరణుమ్రొక్కె
శరణన్న వారిని చేకొందువయ్యా
నన్ను రక్షించుమీ నమ్మితిని దేవ

రక్షించుమని నే నొచ్చియున్నాను
కరుణించు మని నేను కాచియున్నాను
నిన్ను నమ్మితినయ్యా నీ మరుగు జొచ్చి
ఆపద గడుపు మీ ఆదిత్య భగవాన్లు

అని ఇట్లు విప్రుండు పలుకుతుండగనూ
ప్రతి వాక్య మిచ్చెనే భగవాను తాను
చూడు మా గ్రామాన సోమిదేవమ్మ
సకల గుణంబులా సర్వజ్ఞురాలు

మాకు చెలికత్తెవలె మా భక్తురాలు
మమ్ములను పూజించు మగువ ఎపుడును
మున్నూట అరవై ముఖ్య వ్రతములనూ
అన్ని వ్రతముల జేసిన ఆ పుణ్యశాలి

అన్నింటి కెక్కువైన అదివారమ్ము
వ్రతము చేయుచు నుండు వనిత ఏవేళ
వనిత ఇంటికి పోయి వారంబు ఫలము
అడిగి తెచ్చుకున్న ఆరోగ్యమౌను

నన్ను చూచిన వారు నవ్వుదురు దేవ
చేర నివ్వరు ఎవ్వరు సీమ లోపలికి
అంగలార్చక నీవు అంగళ్లనుండు
ప్రియము చేసినా చేత పిలిపింతు నిన్ను

మంచి ముఖ్యమైన మాఘ మాసమున
అమర పున్నమ ముందరాదివారమున
మజ్జన్నమాడి మడతలం గట్టి
నీమముతో భక్తి నిష్టతో చేసి

షోడశోపచారాలు సామికి చేసి
పంచామృతములు భానుడికి చేసి
పట్టు పీతాంబరం భానుడికి గప్పి
పచ్చ నక్షంతలూ భానుడికి చేసి

పసుపున పన్నెండు పద్మములు పెట్టీ
ఆవుపాల పొంగ లమరంగ పెట్టీ
ఆది నారాయణునికి అర్పితం చేసి
వడ్డించ వలెనే వనిత వేడుకలా

పచ్చన్ని విస్తళ్లు బాగుగావేసి
పాత్రాభిగారములు పడతిదా చేసి
వడ్డించ వచ్చెనే పరమాన్నములు
పూస పచ్చళ్లు ఊరగాయలు

పప్పున గూరకీ పాయసాన్నములు
బొబ్బట్లు గారెలే ఒలిమి పప్పులును
సన్నబియ్యపన్నము చక్కగబెట్టనే
వడ్డించ వచ్చెనే వనితవేడుకల

అక్షింత లిచ్చేటి ఆ సమయమున
లెక్కకొక్క బ్రాహ్మణుడు తక్కువాయె
భగవాన్లేతెంచె బ్రాహ్మణోత్తముడు
వ్రత సంగమాయేని వనిత ఉప్పొంగా

కాళ్లు కడిగి గంధమక్షతలిచ్చి
షోడశోపచారములు సామికి జేసి
అవపోసన బట్టి ఆ సమయమందు
వనిత నీ వ్రతమొక వారమ్మ ఫలము

దయచేయవమ్మ నీ దాన పాత్రుణ్ణి
చూస్తిర ఒక్క చోద్యమ్మ కలదు
దనధాన్య మడుగుదురు ధనము లడుగుదురు
వ్రత ఫలము లడుగుదురు వచ్చువారెల్ల

అతిగ రోగిని కనుక అడిగితిని తల్లీ
పిన్న పెద్దలు గూడి ప్రేమతో చెప్పె
భగవాన్లేతెంచె బ్రహ్మణోత్తముడు
అపుడు సోమిదేవమ్మ పుత్రులే తెంచి

వనిత చేత వారఫలము ధార పోయించిరి
సూర్యకళలు చేరి శోభితంబాయే
వజ్రకళలు చేరి వచ్చె దేహంబు
అందరు చూచి ముదమందుకొనుచు

చేతులకు ఎంగుళ్లు పారగపోసె
దక్షిణ తాంబూలములు దయతోను పెట్టి
తల్లీ నీ వ్రతము కథ ధన్యుండనైతి
ఈ వ్రతము నేనెట్లు ఆచరింతు

మంచి ముఖ్యమైన మాఘమాసమున
అమర పున్నమ ముందరాదివారమున
ముగుదలు నోచవలె మూడు వర్షములు
అతి వృద్ధులైన అతివలకు నెల్ల

మూడేళ్ల ఈ వ్రతము ఏర్పర్చవలెను
ఏర్పర్చ లేనట్టి ఇంతులకు నెల్ల
పాటగా ఈ వ్రతము పఠించవలెను
పఠించ లేనట్టి పడతుల కెల్ల

పాపమ్ము దేహమున ప్రత్యక్షమగును
అని ఇట్లు సోమిదేవమ్మ
ఆనతియ్యంగ తన పుత్ర మిత్రుకడ
బంధువులతో తాను వ్రతము చేయించెను

సూర్యకళలు వారి శోభితంబుగను
వజ్రకళలు దేరి వచ్చె దేహంబు
దక్షిణ తాంబూలములు దయతోను పెట్టి
ముగుదలు నోచవలె మూడు వర్షములు

కృష్ణజే  కృష్ణజే కృష్ణమ్మ తలతు
ఇష్ట సంపదలు మా కిచ్చి రక్షించు
రామజే రామజే రఘురామ తలతు
సకల సంపదలు మా కిచ్చి రక్షించు

ఈ ముట్ల పాపమ్ము కాచి రక్షించు
రక్షించు రక్షించు రక్షించవయ్య
ఆది నారాయణా కరుణించవయ్యా ॥

# వరలక్ష్మి మీద పాట

## దర్బారీ కానడ - ఝంపెతాళం

స స ని ప । గ మ రి స స ।

వ ర ల క్ష్మి । మా - య - మ్మ ।

ని స రి స రి । గ మ రి రి స ॥

స రు లీ - య । వ - మ్మా --- ॥

మ మ మ పా । దా ద ని ని ప ప

ప ర మ పా । వ ని - వ - మ్మ

మ ప సా ని ప ప । గ మ రి రి స ॥

బ ం గా - రు । బొ మ్మ --------- ॥

మ మ ప పా । దా ద ని ని పా

మ ల్లె లూ - । మొ - ల్ల లూ -

, మ ప ని ద । ద ని సా ని సా

మం చి స ం । పె ం -- గ లూ

రి రి రి రి స రి । గ గా మ రి స సా

కొ ల్ల లు గా ----। తె ----- చ్చి -- మా

మ మ ప మ ప సా । ని ప మ గా మ రి స ॥

కో - ర్కెతీ --------। ర ం ---------- గా - ॥

# పాట

వరలక్ష్మి మాయమ్మ
సరులీయ వమ్మా ॥
పరమ పావని వమ్మ
బంగారు బొమ్మా ॥వరలక్ష్మి॥

(1) మల్లెలు మొల్లలు
మంచి సంపెంగలు
కొల్లలుగా తెచ్చి - మా
కోర్కె తీరంగా ॥వరలక్ష్మి॥

(2) శుక్రవారపు లక్ష్మి
శుభము లీయ గదమ్మ
అత్రి గోత్రము వారి
స్తోత్రమును వినవమ్మ ॥వరలక్ష్మి॥

# దేవి మీద పాట

## సౌరాష్ట్ర రూపక తాళం

మా మ గ రీ స స । స ని ధా నీ స స

దే వీ --- న ను । బ్రో --- చు ట కు ను

స మ గ మ పా ; ప మ । మా ని ద పా మ గ రి స ॥

జా - - గు నీ ------ । కే ---- ల న ---- మ్మా ॥ పర॥

నిద ప మ దా ; దా ; । ద ని స రి సా -

వా ---- గీ శా --- । ర్చి త ప ద యు గ

సీ సీ స ని దా ని ద పా । మ ప దా ని ద ప మ గ రి

వ న రు - హ లో - । చ ని కా వ నీ - మ్మ -

గా రి స స ని ద ని సా సా । స స మ గ మ ప ద ని సా సా

భా వ జ జ న కు న కై నా । ప రి కి ం ప అ ల వి కా ని

ప మ ద ని స రీ గా మీ గ రి సి । ద ని స స ని ద ని ద పా ప మ గ రి

నీ - మ హి మ లు వ ర్ణి ం ప - నీ - ర జా - క్షి నే నెంతదాన

## పాట

(1) దేవీ నను బ్రోచుటకును

జాగు నీ కేలనమ్మ ॥పరదేవీ॥

వాగీ శార్చిత పదయుగ
వనరుహాలోచని కావవమ్మ ॥దేవీ॥

భావజ జనకునకై
పరికింప అలవికాని
నీ మహిమలు వర్ణింప
నీరజాక్షి నేనెంతదాన ॥దేవీ॥

(2) శైల రాజ నందని - నీ
చరిత మెపుడు పాడుచుంటి
సేవ కాది జన రక్షణ
భావ జారి భవినీ మణీ ॥దేవీ॥

కామ కోటి పీఠ నివాసిని
కామితార్థ పరిపాలిని
నీమోము చూపి బ్రోవమ్మా
కామేశ్వరి ముద్దుగుమ్మ ॥దేవీ॥

(3) మోహ తిమర నాశ జగన్
మోహినీ భవాని జనని
పాహి పాహి యనుచు నీ
పద పంకజములె నమ్మినాను ॥దేవీ॥

యోగిని గణసేవిత న
న్నే విధముగ బ్రోచెదవో
నీ భావములను తెలియనమ్మ
బాల త్రిపుర సుందరమ్మ ॥దేవీ॥

# భ్రమరాంబికాష్టకం

## శ్రీరాగ స్వరాలు - మిశ్రచాపు

ని ని స స రి గ । రీ రి రీ గ రి

ర వి సు ధా క ర । వ హ్ని లో చ న

సా స రీ గ రి । రీ స స ని నీ

ర త్న కుం డ ల । భూ ష ణా -----

స రి గ గ రి రి స । స ని ని నీ ని స

ప్ర వి మ లం బు గ । మ - మ్ము నే లి న

నీ స రి గ గ రి । రీ , స సా , ॥

భ క్త జ న చిం । తా - మ ణీ --- ॥

## పాట

రవి సుధాకర వహ్ని లోచన
రత్న కుండల భూషణా
ప్రవిమలంబుగ మమ్ము నేలిన
భక్త జన చింతామణీ ॥

అవని జనులకు కొంగు బంగా
రైన దైవ శిఖామణీ

శివుని పట్టపు రాణి గుణ మణి
శ్రీ గిరి భ్రమరాంబికా ॥

కలియుగంబున మానవులకును
కల్పతరువై యుండవా
వెలయు శ్రీ గిరి శిఖరమందున
విభవమై వెలసిల్లవా ॥

అవని లోపల భక్తవరులకు
అష్ట సంపద లియ్యవా
జిలుగు కుంకుమ కాంతిరేఖల
శ్రీ గిరి భ్రమరాంబికా ॥

అంగ వంగ కళింగ భూముల
అన్ని దేశములందునా
పొంగుచును వరహాల
పుణ్యభూముల యందునా ॥

రంగుగా కర్ణాట ఆంధ్ర
మరాట భూముల యందునా
శృంగిణి దేశముల వెలసినా
శ్రీ గిరి భ్రమరాంబికా ॥

సాక్షి గణపతి కన్న తల్లివి
సద్గుణావతి శాంభవీ
మోక్ష మొసగెడి కనక దుర్గవు

మూల కారణ శక్తివీ
శిక్ష చేతువు ఘోర భవముల
శ్రీ గిరి భ్రమరాంబికా ॥

వెల్లి వెలసెను నీదు ప్రభావము
విష్ణు లోకము నందునా
పల్లవించెను నీదు భావము
బ్రహ్మ లోకము నందునా ॥

మొల్లముగా కైలాస మందున
మూడు లోకము లందునా
చెల్లెనమ్మా త్రిలోక జననీ
శ్రీ గిరి భ్రమరాంబికా ॥

భూత నాథుని వామభాగము
పొందుగా చే కొంటివీ
ఖ్యాతిగా కైలాస మందున
ప్రఖ్యాతి గై కొంటివీ ॥

పాత కంబుల బార దోలుచు
భక్తులను నెల కొంటివీ
సీమ లోపల వినుతి కెక్కిన
శ్రీ గిరి భ్రమరాంబికా ॥

సోమ శేఖర పల్లవాధరి
సుందరీ మణి ధీమణీ

కోమలాంగి కృపాపయోనిధి
కుటిల కుంతల యోగినీ ॥

నా మనంబున బాయకుండెడి
నగకులేశుని నందినీ
శ్వేత గిరిపై వెలసియుండిన
శ్రీ గిరి భ్రమరాంబికా ॥

తరుణి శ్రీ గిరి మల్లికార్జును
దైవ రాయని భామినీ
కరుణతో మమ్మేలు కొంటివి
కల్ప వృక్షము భంగినీ ॥

వరుసతో నీ యష్టకంబును
వ్రాసి చదివిన వారికి
సిరుల నిత్తువు యెల్లకాలము
శ్రీ గిరి భ్రమరాంబికా ॥

శ్రీ భద్రకాళీ విశ్వేశ్వరార్పణమస్తు.

# శ్రీరామ దండకం

## పాలసముద్రము మీద పవళించు రామా

## మోహన స్వరాలు - ఝంపెతాళం

ఫ గ గా రి । రి రి రీ స

పా ల స ము । ద్ర ము మీ ద

స స సా రి । గా <u>గ మ రీ</u> ,

ప వ ళిం చు । రా మా -----

ప గ గా రి । రి రి రీ స

ఆ ది శే ష । ని పై ని ద్ర

ప స సా రి । గా <u>గ మ రీ</u> ,

సే - విం చు । రా మా -----

### పాట

పాలసముద్రము మీద పవళించు రామా

ఆది శేషుని పై నిద్ర సేవించురామా

వట పత్ర శాయిపై పవళించురామా

శ్రీలక్ష్మితో నుండు స్థిరముగ రామా

గ గ గా ధి । రి రి రీ స । సా , , , । , , , , , ॥

ద ం డా ము । ద ం డా - మూ --- । ------- ॥

దండాము కోదండ పతివైన రామా
దండకారుణ్యమున చరించిన రామా
దండిగా నసురుల చండిన రామా
దయతోటి మమ్మేలు దశరధ రామా
దండాము దండాము ॥

సురలెల్ల మొరలిడితె ఆలించిన రామా
సురవైరి ద్రుంచి మురవైరి రామా
అభయ మిచ్చిన వారిని అంపిన రామా
చారుగుణాభి రామ అయోధ్యరామా
దండాము దండాము ॥

పుత్ర కామేష్ఠి యందు పుట్టిన రామా
దశరధ సుతుడవై జన్మించిన రామా
కల్యాణ కౌసల్య సుతుడవౌ రామా
అన్న తమ్ములు నలుగు రమరిన రామా
దండాము దండాము ॥

తాటకీ దర్పము నణచిన రామా
కౌశికుని యాగము గాచిన రామా
మాయా మృగమును చంపిన రామా
అసురులను వధియించి యున్న శ్రీరామ
దండాము దండాము ॥

జనకుడు లేఖలు వ్రాయగా రామా
దశరధుల కెరిగింపగా రామా

జనకపురి కపుడు ఏగిన రామా
బలిమితో హరివిల్లు విరచిన రామా
దండాము దండాము ॥

సీత జూచి వరియించిన రామా
శ్రీ మీకు అమరింది శ్రీరామా
ధనస్సు వంచిన దనుజారి రామ
విలువిద్య చేకొనిన విజయ శ్రీరామ
దండాము దండాము ॥

విలు విరచిన యట్టి విఖ్యాత రామా
ధర క్షత్రియుల నెల్ల గెలిచితివి రామా
దేవ దుందుభులు మ్రోయగా రామా
వేడుకతొ ప్రఖ్యాతి వెలసిన రామా
ఆనంద శుభలీల నమరిన రామా
దండాము దండాము ॥

దేవత లందరు పొగడంగ రామ
సురలు పూల వాన కురిపించె రామ
మునులు మీ కెపుడు మ్రొక్కుదురు రామ
మగువ మెడకు మంగళసూత్రం రామ
భాష్యాము కట్టిన పతి శ్రీరామ
దండాము దండాము ॥

జనక సుతను పెండ్లాడిన రామా
జానకి తోడుకుని వచ్చిన రామ

పరశురాముని భంగపరచిన రామ
సాకేతపురి కపుడేగిన రామ
దండాము దండాము ॥

తండ్రి పట్టము కట్టదలచితే రామ
తల్లి అడవుల కంపె మిమ్ము శ్రీరామ
తల్లి, తమ్ముల, సుఖముకై రామ
అతివ, తమ్మ, నీవు అరగితివి రామ
దండాము దండాము ॥

తపసి వేషంబు వేసితిరి రామ
చిత్రకూటమునకు చేరితివి రామ
వనమును ఓరగించి వచ్చితివి రామ
పర్ణశాల కట్టి నిలిపితివి రామ
దండాము దండాము ॥

చుప్పనాతి ముక్కు చెక్కించిన రామ
ఖరదూషణాదుల ద్రుంచిన రామ
కనకంపు మాయామృగ మొచ్చె రామ
పర్ణశాల ముందరాడెను రామ
దండాము దండాము ॥

సీత జూచి దాని తెమ్మనెను రామ
విల్లు నంబూ తోటి వెడలిన రామ
వెనుక వెనుకకు మృగము నడచెను రామ

అడవిలో కప్పుడు వెళ్లెను రామ
దండాము దండాము ॥

'హా సీత హా లక్ష్మణా'ని అర్చెను రామ
మీరని, మీదేవి భ్రమసెను రామ
లక్ష్మణుని మీయొద్దకు పంపెను రామ
రావణుడు మాయతో వచ్చెను రామ
దండాము దండాము ॥

జానకిని తోడుకొని పోయెను రామ
రావణునితో జటాయువు పోరు రామ
అంతట హనుమంతు నేలిన రామ
చెట్టు చాటున వాలినేసిన రామ
దండాము దండాము ॥

వాసిగా సుగ్రీవు నేలిన రామ
అవనిజ గుర్తుకని శ్రీరామ
ఆనవాలిచ్చి పంపినా రామ
హనుమంతు వారధి దాటెను రామ
దండాము దండాము ॥

ముద్రిక సీతకు ఇచ్చెను రామ
వరుస వనమంత పెరికెను రామ
అక్షయ పుత్రుని జంపెను రామ
లంకంత భస్మము చేసెను రామ
దండాము దండాము ॥

మీపాలి బంటునని వచ్చెను రామ
సీత జాడ జూచి వచ్చేను రామ
శిరోమాణిక్యము అందుకొని రామ
మరలి వారధి దాటి వచ్చేను రామ
దండాము దండాము ॥

ఆనవాలిచ్చి మ్రొక్కేను రామ
జానకి క్షేమాన యున్నది రామ
ఇది మంచి సమయము తర్లు మీ రామ
వనచరులతో గూడి వేంచేసె రామ
దండాము దండాము ॥

సైన్యముతో గూడి వేంచేసె రామ
కుల పర్వతాలన్ని తెచ్చితివి రామ
నీలుడు సేతువు కట్టెను రామ
ఉడత గట్టున ఇసుక పోసెను రామ
దండాము దండాము ॥

వారధి దాటి లంక జొచ్చిన రామ
లంక ముట్టడి వేసి నిలిచిరి రామ
కుంభ కర్ణాదుల కూల్చిన రామ
ఇంద్రజిత్తుని పడవేసిన రామ
దండాము దండాము ॥

రావణాసురు తలలు ద్రుంచిన రామ
లంక విభీషణునికి కట్టిన రామ

జానకి పంతము చెల్లించిన రామ
సీతను సామ్రాజ్యము చేయుచున్న రామ
దం॰డాము దండాము ॥

సీత అగ్నియందు జొచ్చెను రామ
సీతతో పుష్పక మెక్కిన రామ
అయోధ్య పురికి వచ్చిన రామ
తండ్రి మరణము విని శోకిస్తివి రామ
దండాము దండాము ॥

కౌసల్య కౌగిటను చేరిన రామ
సీతతో పట్టంబు కట్టుకుని రామ
వేడుకతొ పదహారు వేలేండ్లు రామ
ముప్వురు తమ్ములతో గూడి శ్రీరామ
దండాము దండాము ॥

సుఖముగా రాజ్యమ్ము ఏలిన రామ
ఆట పాటలు వారు ఆడంగ రామ
అందరు కట్నాలు ఇవ్వంగ రామ
నవరత్న రాసులతొ నిండెను రామ
దండాము దండాము ॥

తేరెక్కి వీధులా తిరిగిన రామ
కరుణతొ కౌసల్య వర్ధించెను రామ

అన్నతమ్ముల పంక్తి కూర్చుంటిరి రామ
ప్రీతితో భోజనం చేస్తిరి రామ
దండాము దండాము ॥

కర్పూర తాంబూలం వేసిరి రామ
ఒప్పుగా మీసేవ చేసితి రామ
ఇపుడు నీపుణ్యశాలిని రామ
యమునికి నన్నప్పగించకు రామ
దండాము దండాము ॥

యముడంటె భయమగు నాకు శ్రీరామ
ఆది మూలమని తలచితిని రామ
మమ్మాదరించి చూడుమూ రామ
తలచనేరక మోసపోతిని రామ
దండాము దండాము ॥

తలచితిని నామీద దయవుంచు రామ
సతులు పతులు మిమ్ము తలచుదురు రామ
చేపట్టిన సతులను పోషించు రామ
ఇక్ష్వాకుల వంశ వర్ధన రామ
భద్రాచల మందు వెలసిన రామ
దండాము దండాము ॥

# తులసి పాట

## వనమాలి నా హృదయమున

## శ్రీరాగ స్వరాలు - ఆదితాళం

పల్లవి :-

ప ని ని స । స స సా । ని స ని స । ని ప పా

వ న మా - । - లి నా । హృద యా -। - ము నా

మ ప మ ప । మ గ గా । రి మప ని । ప ప ప మ

వ ద లా - । - క నే । ద ల తూ - । - తు ల సి

చరణం :-

రి మ మమ । మ గ రి స । రి మ మ ప । పా ప మ

ప ర మ ద । యా - క ర । రా - వా - । - మ ము

ప మ ప ని । ని ని ని ప । ప ని ని స । సా సా ,

పా - లిం । పు ముఁ - । దే - వా - । ---------

ప రి రి రి । రి రి గ రి । స ని స ని ।ప మ పా

అ ర మ ర । లే - లా - । స రుచి ర । పా - లా

ప రి రి రి । రి గ రి స । స ని స ని । ని ప ప మ

అ గ ణి త।సు ం ద ర।గు ణ జా - । లా - హ రి ॥

# పాట

పల్లవి: వనమాలి నా హృదయమున
వదలక నేదలతు తులసి ॥వనమాలి॥

చరణం: (1) పదమ దయాకర రావా - మము
పాలింపుము ఓ దేవా
అరమర లేలా సురుచిర పాలా
అగణిత సుందర గుణజాలా హరి ॥వనమాలి॥

(2) శంఖు చక్రధర శాఙ్గ పాణినా
సంక టంబులను బాపు మురా
సంకట హరణా వెంకట రమణా
స్కందపురి పరిపాలన గిరిధర ॥వనమాలి॥

# శ్రీ వేంకటేశ్వర స్తోత్రం

## చరి - క్లై. వి తాళం లేకుండా పాడుకోవచ్చు

రి సా । ని ని నీ ని ని నీ సా

శి రం । శి వ వ జ్ర కి రీ టం

ని స రీ । ని స రీ స స సా సా ।

వ ద నం । శ శి వ ర్ణ ప్ర కా శం

## స్తోత్రం

శిరం శివవజ్ర కిరీటం
వదనం శశివర్ణ ప్రకాశం
పాణే కస్తూరీ శ్రీ గంధం
కరే వజ్ర కుండల శోభితం

నాశిక సువాసినీ పుష్పదళం
నయనే శశి మండల ప్రకాశం
కంఠే సువర్ణ పుష్పమాలాలం కృతం
కరం కరుణాభయ సాగరం

భుజే శంఖ చక్రగదా ధరం
సువర్ణ యజ్ఞోపవీత భూషణం
సర్వాంగే పట్టు పీతాంబర ధరం
పాదం నయా నంద రూపం

దర్శనే సర్వపాప హరం
సర్వ రోగ నివారితమ్
సర్వ భక్తిమయం సర్వ ప్రేమ మయం
సర్వ సువర్ణ మయం

పాహిమాం శ్రీవేంకటేశ్వరం
తిరుమల నివాసం - శ్రీవెంకటేశ్వరం.

# గౌరి నోము

**చ. రి, అంగ, శుమ, కా.ని - ఝంపెతాళం**

రి మ మా గ । రీ సా స

శ్రీ - గౌ రి । దే వ మ్మ

ని సా స । సా ; , ॥

నా రా య । ణా ----- ॥

రి మ మ మ గ । రి స సా స

నో ము - లే - । నో - మా ము

ని సా స । నా ; , ॥

నా రా య । ణా ------ ॥

## పాట

శ్రీ గౌరి దేవమ్మ - నారాయణా
నోములే నోమాము - నారాయణా
ఏడు కొండల వాడు - వారాయణా
యేదములే చదవంగ - నారాయణా
యేడుగురు కన్యకలు - నారాయణా
యేటి నీళ్లకె బాయిరి - నారాయణా
యేడుగురు కన్యకలు - నారాయణా
యేమనీ పరికిరీ - నారాయణా
అంతట్లొ వొకకన్ని - నారాయణా

నిలబడం వొక్కకన్ని - నారాయణా
అంతట్లొ వొకకన్ని - నారాయణా
నిలబడిం వొకకన్ని - నారాయణా
అంతట్లొ వొకకన్ని - నారాయణా
పోతు విందామనె - నారాయణా
అంతట్లొ వొకకన్ని - నారాయణా
యింటేమి ఫలమన్నె - నారాయణా
అంతట్లొ వకకన్ని - నారాయణా
చెవిని పెట్టక పాయె - నారాయణా
యేడుగురు కన్యకల - నారాయణా
యముడు తోలుక పాయె - నారాయణా
నిలబడిం దామన్న కన్నిక్కి - నారాయణా
నిల్వుటద్దా లిచ్చె - నారాయణా
పోతు విందామన్న కన్నిక్కి - నారాయణా
పూలదండా లిచ్చె - నారాయణా
చెవిని పెట్టని కన్నిక్కి - నారాయణా
చెవులకే బేడీలు - నారాయణా
నోట పెట్టని కన్నిక్కి - నారాయణా
నోట్టికే బేడేలు - నారాయణా
బాలలు పాడితే - నారాయణా
బాసింగములు గల్గు - నారాయణా
వగిసోళ్లు పాడితే - నారాయణా
వైభోగములు గల్గు - నారాయణా
ముసిలోళ్లు పాడితే - నారాయణా
మోక్షంబు గలిగేని - నారాయణా

# నవగ్రహాల పాట

(చ. రి, - అంగ - చ. ద్వై) మోహన - చతురశ్రం (మధ్యమ శృతి)

ధా స స । రీ రి రి । రి రి రి రి । గా రీ

శ్రీ శై - । లే శ్వ ర । వ ర త న । యూ డూ

సా స స । సా రీ । గా , , । , , , ,

తే జ । స్కా మూ । డూ --- । ----

రీ గా । రీ సా । సా సా । స ధ ధా

సి ద్ధీ । బు ద్ధీ । వి నా । య కు డూ

ధ ధ ధ రి । రీ రి స । రీ ; । , , , ,

సీ - తా - । వ ర దూ - । డూ ---- । ----------

గ గ గ గ । గ గ రీ । రి గ పా । గ గ రి

గ జ ము ఖ । ధ రు డూ । గ ణ నా । య కు డూ

సా రి రి । స రి గ గ । రీ రి స । ధ ధ పా

మూ ష క । వా - హ న - మో దు క । హ స్తు డు

పా ధ రి । రి రి రి రీ । రీ రీ । రీ గ రి సా

గ్ర హం గ । గ ణ ప తీ । ర క్షిం । చు ము నీ

సా , రి । గా రి స । సా , ధ । , , , ,

ద ం వ । తు లా । నూ ---- । , , , ,

## పాట

(1) శ్రీ శైలేశ్వర వరతనయుడు । తేజస్కాములు
సిద్ధీ బుద్ధీ వినాయకుడు । సీతావరదుడు
గజముఖధరుడు గణనాయకుడు
మూషక వాహన మోదక హస్తుడు
గ్రహంగ గణపతీ రక్షించుమూ ఈ
దంపతులనూ ॥

(2) హంస వాహన అబ్జాసనుడు, నారాయణ సుతుడు
పాణీ తలమున వీణా గల్గిన వాణీ విభుడు
వేదాజనకుడు వేదాతీతుడు
వేదాంతార్థ విచారపరుడు
బ్రహ్మదేవుడు రక్షించుము ఈ
దంపతులనూ ॥

(3) లక్ష్మీ సహితుడు నిక్షేప్రాజ్ఞుడు పక్షివాహనుడు
పాతక సంహారుడు, పీతాంబరధరుడు
అహల్యశాప విమోచనుడు
అక్షయ మొసగిన ఆదిదేవుడు
శ్రీ మహా విష్ణువు రక్షించుము ఈ
దంపతులనూ ॥

(4) పార్వతి సహితుడు, పన్నగధరుడు, ఫాలనేత్రుడు
గౌరీహితుడు, గంగాధరుడు, గజచర్మాబరధరుడు
కరిముఖ జనకుడు గరళ గ్రీవుడు

కైలాసాద్రి నివాసుండితడు
సాంబశివుడు రక్షించుము ఈ
దంపతులనూ ॥

(5) రక్తవస్తువ ప్రీతికరుడు, రక్తాంబర ధరుడు
రక్తగాత్రుడు, ఋగ్వేదుండు, రాచకార్యుండు
పది, మూడు, ఆరిట, ఫలదాయకుడు
పంచరాశిన నివసించితుడు
సూర్యగ్రహ రక్షించుము ఈ
దంపతులనూ ॥

(6) తెల్లని గంధము, తెల్లనిమేను, తేజస్కాముడు
రోహిణి హితుడు రాత్రేశ్వరుడు రూఢీ ఇతడు
మూడారిట పది మును జన్మంబుల
ముఖ్యుడు కర్కట కేశ్వరు డితడు
చంద్ర గ్రహ రక్షించుము ఈ
దంపతులనూ ॥

(7) మేదిని సుతుడు, మేషాలోలుడు, మేధాతీతుడు
పదకొండిట మూడారిటను పాలించే వాడు
ఆటక ధాన్యము ఆహార పరుడు
అగ్నిహోత్రుడికి అనుకూల పరుడు
అంగార గ్రహ రక్షించుము ఈ
దంపతులనూ ॥

(8) అప్రకాశుడు, ఆదిత్యాత్ముడు, అంత్యతోత్తముడు
కన్యా, మిథున, రాసులయందు, కాంక్షత గలవాడు

ఎప్పటికి ఫలదాయకు డితడు
బుధ గ్రహా రక్షించుము ఈ
దంపతులనూ ॥

(9) మీన ధనుస్సూ, లా గారముగా మేదిని లోపలనూ
తొమ్మిది, రెండు, ఏడు, అయిదింట తొలుతగ ఫలమిచ్చు
ఋగ్వేదోత్తుడు లోకాతీతుడు
ప్రీతద్రవ్య ప్రీతి కరుండు
బృహస్పతి గ్రహా రక్షించుము ఈ
దంపతులనూ ॥

(10) వృష, తుల, రాశి, ఈ రెండింటను విహరించేవాడు
భార్గవసుతుడు, దానవ గురుడు ప్రఖ్యాతైనాడు
ఆరు, ఏడు, పది, మూడు, గాకను
ధనము లొసంగెడి ధవళ శరీరుడు
శుక్ర గ్రహా రక్షించుము ఈ
దంపతులనూ ॥

(11) మంద గమనుడు, మలిన శరీరుడు, మలినాంబధరుడు
ఆరు మూడింటను, అనుకూలుండు, ఆయుష్కారకుడు
కుంభ మృగాదుల కోరిన విభుడు
ఛాయా సుతుడు సాయక ధరుడు
శనిగ్రహా రక్షించుము ఈ
దంపతులనూ ॥

(12) కృష్ణ వర్ణుడు, కృష్ణ శరీరుడు, కృష్ణాంబర ధరుడు
కృష్ణ పరుడు, నిష్టాపరుడు, శ్రేష్ఠ డీతడు
మూషాశనుడు, మన్మధ మిత్రుడు
మూడారింటను ముఖ్యుం డితడు
రాహుగ్రహా రక్షించుము ఈ
దంపతులనూ ॥

(13) చిత్రవర్ణుడు, చిత్రశరీరుడు, చిత్రాంబరధరుడు
చిత్ర గుప్తాదుల తోడ మిత్రత గలవాడు
రషల స్థానము నందున శుభదుడు
రుషలి పతుడు, కుడుద్వాసనుడు
కేతుగ్రహా రక్షించుము ఈ
దంపతులనూ ॥

(14) ఆశించెవ్వరు నవగ్రహ మంగళహారతి పాడినను
ఐశ్వర్యంబులు చాలగకల్గు, అంతేగాకుండ
వాసిగ శ్రీ వారణాసి సుబ్బయ్య
అశ్రిత హృదయ నివేశుండైన
శ్రీ శైలీశ్వర వర సన్నిధికి
చేరెద మెల్లప్పుడూ ॥

# చిలుకు ముగ్గుల నోము

## శ్రీకరంబగుచున్న శ్రీలక్ష్మితులసి

## చ. రి, సాగా, చ.ద్వై - ఖండగతి

స ద ద స స । స స సా స

శ్రీ - క ర ం । బ గు చు న్న

సా రీ రి ।గ గ రీ ,

శ్రీ ల క్ష్మి । తు ల సీ -

స రి గ రి గ । స రి గ రి గ

ఏ - క చి - । త్తం బు నా -

రి స స స స । సా సా ,

ఏ - మ ర క । చు న్నా -

## పాట

శ్రీకరం బగుచున్న శ్రీలక్ష్మి తులసి
ఏకచిత్తంబునా ఏమరక దలతు ॥
మహిమీద వెలసినా మహలక్ష్మి తులసి
మనసు పూర్ణంబుగా హరిహరిని దలతు ॥

వేదశాస్త్రంబులా వెలసినా తులసి
పొడుకొని నా హృదయ పావనంబుగాను ॥
నల్లని రేకులా తులసమ్మ దెచ్చి
బృందావనం వేసి కుదురొప్ప నిల్పి ॥

ప్రాతః కాల మందు గోమయం దెచ్చి
అలికిన అత్యంత పాపములు బాము ॥
ముగ్గున పద్మములు పెట్టి రెవరయినా
మూడులోకంబుల ముక్తులై వుంద్రు ॥

పద్మాన పంచవన్నెలు గూర్చి రెవరయినా
లెక్కలేని పుణ్యకల మనుభవింత్రు
ఎండన వండినా యేచి పూచినను
నిండైన భక్తితో నినుగొల్వ వలెనూ

మృత్తిక సోకినా మేనంతలోనే
అపమృత్యు లెడబాయు నా క్షణ మందు
నిండు ఉదకంబులూ పోసినా వారలు
మండలం యేలుదురు మత్తేభగమనా

తులశమ్మ కళ్లార జూచి మ్రొక్కినను
అపమృత్యు లెడబాసి బొందెదరు
వలగొని అభివందనము జేసినను
వారణాసి పురవాసమే గద్దు

విప్ర తులవర్ధనుడు బీద బ్రాహ్మణుడు
తప్పదు తన పూర్వ కృత ఫలము యెంతో
పలుమారు వేదములు పల్కుచూ తాను
సతి పతులు ఇద్దరూ అతి వినయముతో

సంతతి లేకయు చింతించు చుండి
పరమేశ్వరుని గూర్చి ప్రస్తుతి శాయ
ఘోరమైనట్టి ఆ తపస్సునకు మెచ్చి
వనజనాభుండంత ప్రత్యక్షమాయె

విప్రు వేషంబునా వచ్చి తా నిలచి
ఎండ వాననక యే ప్రొద్దు మీరు
నిండు భక్తితో నుండ కారణం బేమి
తపమునకు మెచ్చితిని కోరెడి వరము

ఇచ్చెద యిష్టంబు ఈ క్షణము నందు
సుతులు లేని వెలితి ఒక్కటిగాని
మహారాజ చింతలూ మరియేమి లేవు
విప్రుని మాటలకు విష్ణువు తాను

ఇచ్చెద·వర కరము ఇంపు మీరంగా
పదహారు వర్షముల బాలునిత్తునా
సౌభాగ్యవతిగాని సుదతి నిత్తునా
విష్ణుని పల్కులకు  పేద బ్రాహ్మణుడు

సతి పతులు ఇద్దరూ మదిలోన దలచి
పుత్రుని శోకంబు పొంద లేమిక
సౌభాగ్యవతి కాని సఖియ నిమ్మనెను
ఊరు వెలుపల నుండు ఒక చూతమ్రాను

ఫలము దెచ్చి పణతి కది ఇమ్మనెను
అని చెప్పి విష్ణుండు వైకుంఠ మేగె
దంపతు లిద్దరు తమ గృహము కొచ్చి
వేకువ జామున వేగ మేల్కొని

తోటకు ఏ తెంచి బ్రాహ్మణోత్తముడు
ఆ ఫలములు గోసి వడినిండ వేసి
ముదముగా తనయింటి కేతెంచి చూడ
వనిత ముందర బెట్టి విప్పితా జూచె

ఒక్కటే ఫలమందు వొప్పుగా నుండె
పరమేశ్వరుండిచ్చు ఫలమింతె గనుక
అధిక ఫలమొచ్చునా అతివరొ మనకు
అపుడు ఆనాతి ఫలమారగించె

నవమాసములు నిండె నాతి కపుడు
దశమాసం బొచ్చు తగు సమయమందు
చిత్తమొచ్చినట్లు చేసెనా బ్రహ్మ
చిత్తరు ప్రతిమ వలె చెలియ జన్మించె

కట్టడి బుద్ధులు కాంతకు జెప్పి
గట్టిగ లలటాన ముమ్మారు వ్రాసి
ఇచ్చెను ఒక సుతను ఇంపు మీరంగ
దశదిశంబులు గడిపి తరుణి కేమరునా

నారాయణమ్మనుచు నామం బెట్టి
అచ్యుతుని దలచుచూ అనుదినంబునను
నాటను బెంచియు నూట బెంచిరీ
పణతికి పరిణయం బాచరించిరీ

పంచమ దినమందు బాలుండు తాను
ఎంచంగ యమపురికి అతివేగ జనియె
ముద్దు పుత్రిక జూచి ముసలు లిద్దారు
పతి సతు లిద్దరు అతిదుఃఖ మొంది

అతివకు తగినంత ధనము యిచ్చి
పరలోక గతులయిరి వృద్ధ దంపతులు
జననీ జనకులు లేక చేడె తానుండె
బృందావనం వేసి పూజ సేయకుండా

విప్రుళు వచ్చినా విడియంబు విడదు
పెద్దలు వచ్చినా ప్రియము సేయాదు
కాంతలొచ్చినా కంట చూడాదు
పరమాత్ముడు దయవచ్చి పణతి దగ్గరకు

విప్రుల వేషమున వృద్ధ మీసమున
జన్నిదము ధరియించి వేదంబు చదివి
కప్పుకొని చల్లని కాడిదోవతులు
వస్త్రంబు చాటున వటపాత్ర మూని

హస్తమున దండంబు అవలంబించి
పట్టుకు చనుదెంచె పణతి వాకిటకు
పెట్టుము వక భిక్ష పేదబ్రాహ్మడికి
చుక్క తెల్లవారె ఒక్క భిక్షమ్మ

ఎక్కడ ఉన్నదని ఇంతి తాబల్కె
అరుణోదయం బాయె ఆకలికి నోర్వ
మరణకాలము వలెను మరి వచ్చినాదీ
పెట్టుము ఒక భిక్ష పేదబ్రాహ్మడికి

వండి వార్చి తెల్లవారింది ఇదిగో
వృద్ధునివని నగచె నీవద్ద బెట్టెదను బలి
అయిన పెట్టుమనె బ్రాహ్మణోత్తముడు
బలి యిల్లె ఘొమ్మని పణతి పల్కె

పడవేయ గైకొని ఆ పామరు డపుడూ
ఇది పద వేలని అందుకుని
పాల సరస్సు వద్దకు పరుగున జనియు
పేరికి వస్త్రంబు పెద్దగాచేసి

పరికించి చూచితే ఫలమొక్కటుండె
కంది గింజయు చూసి కడు సంభ్రమమున
కడువేగమున దెచ్చి యా కందిగింజ
నేల పెల్లగించి నీల వర్ణుండు

సత్వంగల పాదునా విత్తనం నాటి
బొప్ప కుదురుగ చేసి దోసె దుదకంబు
నిత్య సంరక్షణలు నేర్పుతో జేసె
కొమ్మ, పువ్వు, కాయ, కొమరొప్పచుండె

నారాయణమ్మయు నాగలోకంబు
చక్రధరు సన్నిధికి చేరి నిలుచుండి
కరుణ సాగరా నాకు గతియేమి చెప్ప
పెట్టిన వారికే పుట్టుటే సాక్షి

పెట్టని వారికి పుట్టనిదె నిజము
పెట్టిన వారికే పెద్దకాలమ్ము
ఐశ్వర్య విభవము అజుడు తానిచ్చు
పసుపు నీళ్లను త్రాగి కడు మయిలగట్టి

ఇసుక తిన్నెల వెంట ఇంతి నీ వుండు
దూసుకుతికాయ దోసెదుదరంబు
ఆశ్రయించుకు వుండు అవని మడులను
పణతి పామ్మని పల్కె పురుషోత్తముండు

వెలదులకు ఆ వ్రతము కావించెనపుడు
ఆశ్వయుజ శుద్ధ ఏకాదశి మొదలు
పాటింప కార్తికి పున్నమి వరకు
పఠియింపుడే ముగ్గు పరిపూర్తిగాను

చాతుర్మాస్య నెల్లాళ్ల తులసిని పూజించి
ఏకాదశి నాడు ఉపవాసముండి
నాల్గు ఝాములు ముగ్గు నాతి తాబెట్టి
హరివాసంబున జాగరణ జేసి

ఉత్తమ ఏకాదశి చిలుక ద్వాదశి
తులసెమ్మ నెవ్వారు పూజించువారు
తులసిని పూజించి శ్రీలక్ష్మిదేవి
అన్ని లోకంబులా ఆనతిచ్చింది

శ్రీలక్ష్మి ఆనతిని సృష్టిలో జనులు
శుభకరంబుగ తులసి పూజించు చుంద్రు
ఆనందముగ తులసి, దేవ, కురు, మందార
కుందనంపు రోలు కుదురుగా ద్రోచి

అయిదు శేర్లబియ్యం పిండమర గొట్టి
వీసె ఏబులం బెల్లము వేసి
ముత్తైదు తాజేసి మూడు ముద్దలు
తులసెమ్మ కొక ముద్ద తృప్తితో బెట్టె

బ్రాహ్మణునికి ఒక ముద్ద భక్తితో పెట్టి
తనపాలి ముద్దయు రోటిపై నుంచి
తన పాలి ముద్దలో పాలు నెయ్యి పోసి
శ్రీలక్ష్మి వేంచేసె శ్రీహరి కడకు

దండ నమస్కారంబు దగ భక్తి చేసి
వందనంబులు చేసి ముందరను నిలచె
చిరునవ్వు నవ్వుచూ శ్రీకృష్ణుడపుడు
శ్రీఘ్రముగ శ్రీహరి సతితోడ బల్కె

ఓ సతి శ్రీలక్ష్మి సుభద్ర నీవు
కడువేగవచ్చిన కారణంబేమి
చేతులు ముడుచుకుని వేడె తానపుడు
శౌరితో ప్రియురాలు చెప్పంగ దొడగె

శ్రీకృష్ణ ప్రీతితో చిల్క దంపేము
శీఘ్రాన వేంచేయి శ్రీహరి మీరు
అవనిలో బుట్టిన అన్ని జీవులకు
ఆధార మివ్వక అటు మేము చనము

మన కుల పావని మన భక్తురాలు
మననామ మెన్నడుం మరువ దెన్నాడు
ఆ చేడె తోడుకొని అతివ నీ వస్తే
వచ్చెద నేనని వల్లజుడు పలుకు

ఆ మాటవిని పడతి ఆశ్చర్య పడుచు
ఇంతికి పేరేమి ఇల్లెక్కడయ్యా
ఇల్లోనారాయణమ్మ ఇంటిపేరు
ఇల్లు లేక నువ్వుండె అలము క్రింద

అతివ వద్దకు యేగె పతి శీఘ్రముగను
అందెలు పాదారవిందన మ్రోయ
పొంకముగ నుదుటనా కుంకుమ జార
మానుకడ కేతెంచి మగువ లిద్దరు

మావలి వేంచేసి మా నగరి కిపుడు
కోరిన వరమిత్తు కొమ్మ రమ్మనగ
పేరెరిగి పిల్చిన ప్రేమతో నన్ను
ప్రేమతా మీ నగరున పనియేమొ చెపుడి

శ్రీకృష్ణ ప్రీతిగా చిల్కు దంచేము
శ్రీ చాన వేంచేయి చెలియ మా కడకు
బిందు ఫల మిచ్చితే అందు వచ్చెను
బిందు ఫలమీకున్న అందు వచ్చెదను

బిందు ఫలమీకున్న అందు రాననెను
ఇచ్చెద వక రకము యింతి రమ్మన్నా
హస్తము చాచెనా అతివంతలోన
హస్తకంకణాల ఆ ఆదిలక్ష్మి

అక్షింత లుదకంబు అతివ తానుంచె
ఆ చేడె దోడుకుని కడే వేగమునను
శ్రీలక్ష్మి వేంచేసె శ్రీహరి కడకు
వక రకము యిచ్చి ఇంతినిటుదెస్తి

వచ్చి పోక నయిన వారి జోదరుడ
పతికి వరమిచ్చి తె అతివ గూడెదను
సతి సంపగా నేను సరగునను రాను
జన్మ జన్మాలను చేసిన పాపమ్ము

చపలాక్షి నాతోటి చెప్పు మిపుడైనా
పదివేల జన్మాల పతిని వేడితిని
పాపపు జీవుడికి హరి ప్రాపు కలిగె
పతి తోడ బుట్టిన సతి వచ్చితేను

ఇరుగనక పొరుగనక ఏ ప్రొద్దు పోయి
కాంచుడి కలహంబు పెట్టిన దాన్ని
కరుణసాగర నాకు గతియేమొ చెపుము
నా నామము విడచి నన్ను దలచితివి

నాతి నీవు వైకుంఠమందు నుండుమి
పణతి వైకుంఠ పురము కపుడేగె
శ్రీలక్ష్మి తోగూడి శ్రీహరియు రామ
ద్వారకా పురమునకు చనుదెంచి వేగ

కశ్యప వశిష్టాది గౌతమ మునులు
అట్టి భారద్వాజు లా జమదగ్ని
శౌనకాదు లంత నమ్మునీశ్వరు
హరికి జలకంబు వేగ అందియ్యరయ్యా

కమలనాభుల వెంట కదలిరావమ్మా
సరగునను రుక్మిణి జలక మందిచ్చె
తరుణి సత్యభామ తాళొప్ప వత్తి
వలనొప్ప రాధిక వస్త్రమందిచ్చె

గంధంబు హరిమేన మిత్రవిందలచె
సూటిగా లక్షణ సురటి తా విసరె
విరులు దండలు తెచ్చె వేడుకతో సుభద్ర
జాంబవతి తొడుగులు తెచ్చి యందిచ్చె

కాళింది శ్రీహరికి కడు నలంకరించె
ముద్దుల గుమ్మలు తులసి కడకేగి
కుందనపు రోలు కుదురుగా త్రోసి
అయిదు శేర్ల బియ్యం అందులోనుంచి

పీశ ఏబులం బెల్లం అందులో ఉంచి
కుందనపు పచ్చల తోరణాల్గట్టీ
మట్టె లల్లాడగా చిట్టి పాదములె
పట్టు తొడుగుల సరస పణతి యేతెంచె.

కమ్మ లల్లాడగా బొమ్మ వలె నీవు
రమ్మ సరస్వతీ రమ్మ పేరంటం
శంఖు పూసలపేర్లు ధరియించుకొని
శంకరుల పార్వతి రమ్మ పేరంటం

చెరకు చీరలు గట్టి చామంతి ముడచి
చంద్రుని రోహిణి రమ్మ పేరంటం
హస్త కంకణములు హస్తమున మెరయ
అర్జునుల సుభద్ర రమ్మ పేరంటం

పట్టు పీతాంబరం గొప్ప గట్టి
పాండవుల ద్రౌపది రమ్మ పేరంటం
సూడిగంబు లుండి సూటిగా మెరయగ
సూర్యుని ఉషాదేవి రమ్మ పేరంటం

కొల్లారు బల్లెత్తి కొడుకుల తల్లి
వేగరా వెంకటరాయల మంగా
గ్రక్కున కరకంచుకల చీరయు గట్టి
కాశి విశాలాక్షి రమ్మ పేరంటం

బ్రాహ్మణ వీధుల ఓ పణతులార
భక్తితో మా తులసి పాడ రారమ్మ
వేపారి వీధుల ఓ వెలదులార
వేడుకతొ తులసి పాడ రారమ్మా

కోమటి వీధుల ఓ కొమ్మలారా
భక్తితోనూ తులసి పాడ రారమ్మా
అనుచు పేరంటాళ్ల నందర్ని బిలవ
అర్జునుల సుభద్ర లక్ష్మితో వచ్చె

కాంతలందరు గూడి కడువేగ వచ్చి
అందముగ తులసిదే వరుగు ముందర
గోమయం చేత శుద్ధిగ చేసి
పంచవన్నెల ముగ్గులు పణతులు బెట్టి

పంచదళ పద్మములు పణతులుంచిరి
అష్టదళ పద్మాలు అతివలుంచిరి
లక్ష్మియు శ్రీకృష్ణ నలంకరించుకొని
వచ్చి కూర్చుండిరి వరుసతోడుతను

లక్ష్మి నారాయణుల స్థాపించి రచట
పుష్పగంధములతో పూజించి రపుడు
పొన్నలు, పొగడలు, బొడ్డు మల్లెలనూ
పారుజాతంబుల తులసి దళములతో

పరమాత్మ శ్రీకృష్ణ పూజించిరపుడు
బెల్లము దంచియు చలిమిగొట్టి
ముత్తయిదు తాజేసె మూడు ముద్దల్లా
ధూ॰ దీపంబులు తృప్తితో యిచ్చి

నైవేద్య మిచ్చెను నారాయణునకు
వేదంబు జదివి విప్రుల బిలచి
గంధ అక్షత లిచ్చి పాదాలు కడిగి
దక్షణ తాంబూలం భక్తితో నిచ్చి

వాయిన దానంబె వనిత యిచ్చె
దాన మందుకు నంత వేద విప్రుడు
ఆశీర్వచనము చేసక్షత లిచ్చె
తన పాలిక ముద్ద రోటినుంచి

పాలు నెయ్యి బోసి పరగ మర్దించి
వేళ్ల గల చెరకు కోలలు దెచ్చి
నల్ల చెరుకు కోల నాతి చేపట్టి
ఉంగరముల చేత యువిద తాబట్టి

కంకణముల చేత కాంత తాబట్టె
సోమకుని జంపి వేదము లుద్ధరించి
అందముగల మత్స్యావతారా సువ్వి
మందర గిరులైన మరి గృంకిపోని

కూర్మావతారుడైన గోవింద సువ్వి
వసుధ చుట్టుగపోవ వరాహమయిన
వరహావతారుడ వనజాక్ష సువ్వి
స్ధంభము వెడలియు కర్మపురి జేరి

నరసింహరూపుడ నళినాక్ష సువ్వి
పృధ్విమూడడుగులు దానంబు గోరి
బలిదైత్యు నణచు వామనుడా సువ్వి
పృధ్విరాజులను బరిమార్చి నట్టి

పరశురామావతార నీకునూ సువ్వి
రామావతారమున రావణుని జంపి
సీత నేలి నట్టి శ్రీరామ సువ్వి
ముసలమును ధరియించి అసురులను దృంచి

బలరాముడైయున్న పరమాత్మ సువ్వి
బౌద్ధావతారమున బుద్ధులూ బరచి
స్త్రీల నేలి నట్టి శ్రీకృష్ణ సువ్వి
కల్కావతారమున ఖలులను దృంచి

కలియుగము బ్రోచిన కమలాక్ష సువ్వి
అల్లోనేరేళ్ళల్లో యనుచు అతివలంతాకలసి చిలుకు దంపేరు
సతులు పతులు కలిసి చల్లా లాడిరి
శ్రీకృష్ణుపై జల్లె శ్రీలక్ష్మి తాను

బ్రహ్మ పై జల్లె భారతీదేవి
శంకరునిపై జల్లె పార్వతీదేవి
ఇంద్రునిపై జల్లె శచియు చేవంత
చంద్రునిపై జల్లె రోహిణీదేవి

సూర్యునిపై జల్లె నా ఉషాదేవి
అర్జునిపై జల్లెనంత సుభద్ర
పాండవులపై జల్లె ద్రౌపదంతటను
పతులు సతులు తమ చల్లు లారంగ

విడియమ్ము లిచ్చిరి వేడుకమీర
ముత్తయిదు కోముద్ధ ముదముతో నిచ్చి
అల్లోనేరేళ్లల్లో యనుచు
ఉత్తమ ఏకాదశి చిల్కు ద్వాదశి

తులసమ్మ నెవరు పూజించినా
లక్ష్మి దేవన్ని లోకముల కానతిచ్చింది
శ్రీలక్ష్మి ఆనతిని సృష్టిలో జనులు
శుభకరంబుగ తులసి పూజ చేయుదురు

ఈ తులసి మహాత్మ్యం పాడినా, విన్నా
పాడినవారికి బ్రహ్మలోకము
విన్నవారికి గలదు విష్ణులోకము ॥

# మానస పూజ

## శ్రీరామా జయ రామ

### పూరి కల్యాణి - చతురశ్రం

స స సా । సా స ధ । స రి గ రి । గా , ,

శ్రీ రా మా - । మా --- ద । జ య రా - । మా -

గా గ మ । పా , మ । గ మ గ రి । రి స సా

శ్రీ క ర । శృ ం --- । గా --- ర । రా - మా

ప ద ప స । సా స ని । ద ని ని ద । పా , ,

మా - రా - । మా --- । ర ఘు రా - । మా ---

గ మ ప ద । ని ద ప మ । గ మ గ గ । రి రి పా

మా - మా - । స స పూ - । జ ల ను గొ । ను మా -

## పాట

(1) శ్రీరామా జయరామా । శ్రీకర శృంగార రామ
మారామా రఘురామ । మా మానస పూజలను గొనుమ

(2) అఖిలామర ముని నాయక
ఆహ్వాన మిదో నీకు
అఖిల లోక రక్షక
సింహాసనం బిదో నీకు ॥

(3) సతతత దీన మందార
స్నానంబునకు జలంబిదో
వ్రతము సందాన శీల
వస్త్రయుగ్మ మిదో నీకు

(4) పాతక సంహరణ నీకు
పాద్య మిదో పాదములకు
అంతరాత్మ అమరవంధ్య
అర్ఘ్య మిదో హస్తములకు ॥

(5) ఆది మధ్యాంత రహిత
ఆచమనం బిదో నీకు
మధుసూదన మదన జనక
మధుపర్కం బిదో నీకు ॥

(6) పుణ్య చరిత పురుషోత్తమ
పుష్పదామ మిదో నీకు
అతి దయాకర పతిత పావన
అగరు ధూప మిదో నీకు ॥

(7) యతి మునీంద్ర దేవవంద్య
యజ్ఞో పవీత మిదో నీకు
చతురానన జనకదేవ
చందనం బిదో నీకు ॥

(8) కరుణాకర సుగుణ ధామ
కర్పూర దీప మిదో నీకు

నర మృగావ తార ధీర
నైవేద్యం బిదో నీకు ॥

(9) దారుణ దారిద్ర్య హరణ
తాంబూలమ్మిదో నీకు
నీరజాసనాది వినుత
నీరాజనం బిదో నీకు ॥

(10) మార కోటి సుందరాంగ
మంత్ర పుష్ప మిదో నీకు
పరమ పురుష రామచంద్ర
ప్రదక్షణం బిదో నీకు ॥

(11) శ్యామ సుందర షోడ శోప
చారములను స్వీకరించి
కామేశ్వర దాస వరద
కరుణతొ కైవల్యమిమ్మ ॥

# కృష్ణహరే ముద్దు కృష్ణహరే

### ఖరహారప్రియ - త్రిశ్రం, చతురశ్రం

### త్రిశం

స స స । స స ర్ి । స ని ద । ప ద మ మ

కృ ష్ణ హ । రే ము ద్దు । కృ ష్ణ హ । రే - అ ని

ప ద నీ ద । ప ద మ మ । ప ద నీ ద । పా ,

పి ల చే ద । రా - ని ను । పి ల చే ద । రా - ॥

### చతురశ్రం

ప ద ని ద । పా పా । ప ద ని ద । పా ప ద

వి - ష్ణు స్వ । రూపా । కృ ష్ణు ని । రూ పా ---

ప ద ని ద । పా ప ద । మా ప మ గ రి । సా , , ॥

దు - ష్ట స ం । హ రా - । ర --- మ్మందు । రా-- ॥

## పాట

### త్రిశ్రం

కృష్ణ హరే ముద్దు కృష్ణ హరే అని
పిలచెదరా నిను పిలచెదరా

### చతురశ్రం

విష్ణు స్వరూపా కృష్ణుని రూపా
దుష్ట సంహారా రమ్మందురా

త్రిశ్రం

కృష్ణ హరే ముద్దు కృష్ణ హరే అని
పిలచెదరా నిను పిలచెదరా ॥

చతురశ్రం

శతకోటి మార్తాండ చేచూడ మనిముద్దు
చేతులకు గొలుసులు పెట్టెదరా ॥

త్రిశ్రం

కృష్ణహరే ముద్దు కృష్ణహరే అని
పిలచెదరా నిను పిలచెదరా ॥

చతురశ్రం

పంకజ సన్నుత పలికెద నీ పైన
అత్తారు పన్నీరు జల్లెదరా

త్రిశ్రం

కృష్ణహరే ముద్దు కృష్ణహరే అని
పిలచెదరా నిను పిలచెదరా ॥

# శ్రీదేవిని పూజింతము

## కల్యాణి రాగం - రూపకతాళం

సా స ని దా ప ప । ప మ గ మ ప దా ప ప ప

శ్రీ దే ------ వి ని । పూ --------- జి ం - త ము

పా దా ప స స స । స ని ద ని ప ప మ ప ద ని సా

రా రే - - చె లు । లా -------ర - మీ -------- రు

, ని స రీ రి రి , స స గ రి స స స స

శు క్ర వా ర ము । శు - భ - ది న ము న

ని స ని రి సా స ని ద ప । మ ప ద ని స రి గ రి స ని ద ని ॥

సు ం --- ద ర - ముగ । అ ం - - ద - ర - ము - ను - ॥

## పాట

(1) శ్రీదేవిని పూజింతము
రారే చెలులార మీరు ॥
శుక్రవారము శుభదినమున
సుందరముగ అందరమును ॥శ్రీదేవిని॥

(2) పుట్టినదట పాలకడలి
చందమామ తోడపడుచు
రాజీవము రమ్యగృహము
రమణుడు తులసి వనమాలతో ॥శ్రీదేవిని॥

(3) పసుపు లోని సౌభాగ్యము
కుంకుమలో మాంగల్యము
ఆడబిడ్డ కాభరణము
అఖిల జనుల కాప్త రక్ష ॥శ్రీదేవిని॥

# చందన కైంకర్యం

## కావడ - మిశ్రచాపు

ṇి సా - రీ రీ । రి రీ - రీ రి స

చ ం ద న । మి ది గొ గై -

రి పా - గా , , । ; , - మ మ రి స

కొ ను మా ------ । ---- భ - క్త --

ṇి సా - రీ సా । ṇి రి స - దా , ṇి ḍా , ṇి

చ ం ద న । కృ ప - తో ------------ డ

ని రి స - సా , , । ; , - ; ; ॥

గ ను - - మా ---- । --------------

పా , - రీ , గ । దా ని ద - సా సా

డె ం - ద - ము । నీ - - యం దు

ని సా - రీ స రి । గ గ మ రీ సా

పొ ం దు ప ర । చీ - - అ ర

ని రి స - సా ని ద । దా దా నీ - ని ప పా

వి ం దా న య । నా --------- మా ----

మ ప స - ని ప పా । రి రి గ - రి స సా

ఇ ం - ది - ర । యొ స - గి - న

## పాట

చందన మిదిగొ గైకొనుమా భక్త
చందన కృపతోడ గనుమా ॥

(1) డెందము నీయందు పొందు పరచి అర
విందననయన మాఇందిర యొసగిన ॥చందన॥

(2) మోదము తనర నీమీది ప్రేమచేత
సాదరముననను భూదేవి యొసగిన ॥చందన॥

(3) నీ కైంకర్యము శ్రీకర మధిక మోక్ష
కరమనుచు నీకాంత యొసగిన ॥చందన॥

(4) నీ సేవ కాసించి నిన్నే మదినెంచి
నీసంగతి గాంచి మాసీత యొసగిన ॥చందన॥

(5) రుక్మాంగద నుత రుక్మ భూషణయుత
రుక్మ సోదరి మా రుక్మిణి యొసగిన ॥చందన॥

(6) జడదెబ్బ తగిలిన చక్కని దేహము
బడలె ననుచు సత్యభామ యొసంగిన ॥చందన॥

(7) వాలయము నీతో కేళి దేలుటకు
జాలిచెంది జాంబవతి యొసగిన ॥చందన॥

(8) రక్షణ కరుణా కటాక్ష వీక్షణ కోరి
లక్షణవతి మా లక్షణ యొసంగిన ॥చందన॥

(9) అత్తరు పన్నీరు అనువైన జవ్వాజి
ఒత్తగించి నాగ్నిజిత్తి యొసంగిన ॥చందన॥

(10) పొందుగ ధర నిష్యోం దామృతము చేత
విందు చేసి మిత్రవింద యొసంగిన ॥చందన॥

(11) చీకటి వేళలో నీకు దక్కితి నిక
రాకని మేనత్త రాధిక యొసంగిన ॥చందన॥

(12) అబ్జ వదన పూల్లాబ్జ నయన విదృ
తాబ్జ సదన మా కుబ్జ యొసంగిన ॥చందన॥

(13) ముడచిన పూదండ నిడుకొన్న నీప్రేమ
అడిగి కొనుచు చూడుకుడుత యొసంగిన ॥చందన॥

(14) వేయి జన్మంబుల కైనను తన్నెడ
బాయకు మని రంగనాయకి యొసంగిన ॥చందన॥

(15) పొంగుచు మీతోడ సంగతి చేయుచు
రంగుగ అలమేల్ మంగ యొసంగిన ॥చందన॥

(16) పొంచి మించి కౌగలించి లాలించి
తేలించి వగలెంచిన చెంచిత యొసంగిన ॥చందన॥

(17) ముదమున యమునా నదియందు వలువలు
వదలించినా గోపవనిత లొసంగిన ॥చందన॥

(18) నారూఢి భక్తి బ్రహ్మానందమునుచెంది
శ్రీరామ కృష్ణుడు చేరి యొసంగిన. ॥చందన॥

# ఆరగింపు సేవ

## ఆరగించవయ్యా మాఅయ్యా కేశవ

### కాపిరాగం - త్రిశ్రగతి ఆది

రీ మ - ప ని ప - గా రి - సా రి

ఆ ర గి ం చ వ య్యా మా -

ని స ని - స గ రి - సా , - , , , ॥

అ - య్యా కే - శ వా , ------------ ॥

స గ గ - గ గ మ - గ మ , - , గ మ

కూ - రి మి తో - డు త ప రి

రీ మ - ప ద ప - గ గ రి - స ని స ॥

వా ర జ న ము తో - డ గూ - డి ॥

రి మ ప - ని మ ప - ని స స - స ని స

అ - న్న ము క్షీ - రా - న్న ము చి -

సా గ - గ గ మ - రి మ గ - రి స స

త్రాన్న ము ఘృ త సూ - ప ము ద ధి

పా రీ - స సా - ని ద ని - ప ప ప

ప న్ను గ మా భ - క్త వ రు ల

రీ మ - ప ద ప - గా రి - స ని స ॥

ప ళ్లె రం బు ల దె చ్చి నా - ను ॥

## పాట

ఆరగించవయ్యా
మా అయ్యా కేశవా ॥ఆరగించవయ్యా॥

కూరిమి తోడుత పరి
వార జనముతోడ గూడి ॥ఆరగించవయ్యా॥

చరణం (1) అన్నము, క్షీరాన్నము,
చిత్రాన్నము, ఘృత సూపము, దధి
పన్నుగ మా భక్త వరుల
పళ్లెరంబుల దెచ్చినాను ॥ఆరగించవయ్యా॥

(2) పెక్కు పిండి వంటలు
మధుశర్కర ఖర్జూరములను
మక్కువతో మహదేవి గూడి
చక్కగ వేంచేసి మీరు ॥ఆరగించవయ్యా॥

(3) పనస, నారికేళ, ఖర్జూర,
కదళి, చూత, ఫలముల
అనువుగా హరిదాసు లందరు
అవసరంబుగ దెచ్చినారు ॥ఆరగించవయ్యా॥

(4) వాసిగల శ్రీ ధుండిపుర
నివాసి యై యున్నట్టి రామ
దాసురాలిని బ్రోవ వలెను
తామసించక వేగ మీరు ॥ఆరగించవయ్యా॥

# సత్యనారాయణ స్వామి పూజ

## మధ్యమావతి రాగం - త్రిశ్రం

రీ మ । ప ని సా ని । ప ప మ । రి రి రి

స త్య । నా - రా - । య ణ । స్వా మి కి

సా రి । రి స నీ̣ ని̣ । నీ̣ స । రీ ,

ని త్య । మ ం గ ళ । మా న । రే

రి రి మ । ప ప నీ మ । పా ప । పా ,

ముగు ద । ల ం ద రు । గూ - । డి

రి ప । ప మ రీ స । స̣ ని̣ పా̣ ని । సా , ॥

ని త్య । మ ం గ ళ - మా । న । రే -

## పాట

సత్యనారాయణ స్వామికి
నిత్యమంగళ మనరే
ముగుదలందరు గూడి
నిత్యమంగళ మనరే ॥

నిత్యమంగళ మనరే
నిత్యమంగళ మనరే ॥

ముత్యాలు గూర్చిన ముద్దు పళ్లెరములో
బంగారు మొలత్రాడు శృంగారముగ నుంచి

నిత్యమంగళ మనరే
నిత్యమంగళ మనరే ॥

దోప ధూపముతోటి
నైవేద్య ప్రసాదం
మంత్ర ఉపవాసముతొ
ఒప్పించరె ॥

నిత్యమంగళ మనరె
నిత్యమంగళ మనరె ॥

పాలు చక్కెర నేయి
విల గోధుమ నూక
ఒప్పుగా ప్రసాదం
ఒప్పించరె ॥

నిత్యమంగళ మనరె
నిత్యమంగళ మనరె ॥

నిష్టా గలిగిన వారికి
కష్టాలు విడిపోవు
అందముగా సుందరు
లందారు కలసి ॥

నిత్యమంగళ మనరె
నిత్యమంగళ మనరె ॥

# మంగళం హారతి

## ఘల్లు ఘల్లున పాదగజ్జె లందే మ్రోయ

### సురట - మిశ్రచాపు

(1) ప పా - పా - పా - ప ద[2] ప - మ[1] గ[2] మా[1]

ఘ - ల్లా ఘ ల్లు న - పా - ద

ప పా - పా పా - ప ద ప - మ గ మా

గ - జ్జె లం - దె లు - మ్రో - య

ప పా - పా పా - ప ప ని[1] - ని[1] మ మా

క ల - హం స - న డ - - కా - ల

ప పా నీ[2] నీ[2] - స నీ[2] - సా , ,

క లి కీ ఎ క్క డీ కే , ,

స సా - నీ సా - రి రీ - రీ గ రి

జ డా లో నూ గ ం గా ను -

స స ని - సా రి స - నీ ద పా పా

ధ రి - యించు - కొ - న్న ట్టి

ప సా - సా సా రి స నీ ద పా పా

జ గా మూలే ---- లే - జ గ

మ మ గ రీ రీ - రి మా - ప ద ని ప స ని ద ప

ధీ - - శు స న్ని ధి - కే --------------------

, పా మ గ రీ - , రి మ గ రి గ స ॥

, మం గా - ళం - మ ం గ - ళ ం ॥

## పాట

(1) ఘల్లు ఘల్లున పాద
గజ్జెలందెలు మ్రోయ
కలహంస నడకల
కలికి ఎక్కడికే

జడలోన గంగను
ధరియించు కొన్నట్టి
జగము లేలే జగ
దీశు సన్నిధికే

- మంగళం - మంగళం-

(2) బొడ్డు మల్లెలు జాజి
దండాలు మెడ నిండా
అందమెరిగిన జగ
దాంబా ఎక్కడికే

అందాము విభూతి
అలరు శ్రీగంధాము
నలదీన నీల
కంఠేశు సన్నిధికే

- మంగళం - మంగళం-

(3) తళ తళ మనూ రత్న
తాటంకములూ మెరయ

పసిడీ మండలా మూల
పణతీ ఎక్కడికే

కలియుగ జన్మామ
గల శివుడైనట్టి
గురువైన శంభు
శంకరుని సన్నిధికే

- మంగళం - మంగళం-

(4) హెచ్చూ పాపటా బొట్టూ
రత్నా కిరీటమ్ము
ఏమమ్మ కరుణా
కటాక్షీ ఎక్కడికే ?

కడు పెద్ద రుద్రాక్ష
మెడలో హారము దాల్చి
నందీనెక్కెడు జగ
ధీశు సన్నిధికే ॥

- మంగళం - మంగళం-

(5) చెంగావి చీరలూ
చెంగూన జారంగ
రంగైన నవమోహ
నాంగీ ఎక్కడికే ?

చంద్రూని శిరసూన
ధరియించు కొన్నట్టి
మండాలా మేలే
నందీశు సన్నిధికే ॥

- మంగళం - మంగళం-

(6) సన్నంపు నడుమూపై
బిళ్లలా ఒడ్డాణము
మెరిసేటి బంగారు
బొమ్మా ఎక్కడికే ?

కన్నులూ మూడూ
భుజంబు లారూ
గల అర్ధ నారీశు
శివుని సన్నిధికే

- మంగళం - మంగళం-

(7) అభయ హస్తములాచే
కరకంకణము రాజ
వరమూ లిచ్చెడి వాడు
గౌరీ ఎక్కడికే ?

- మంగళం - మంగళం-

# రామ రామ యని

## ఘల్లు ఘల్లుమని - వలె

## మరట రాగం - మిశ్రచాపు

(1) రామ రామ యని రమణులు స్మరియించి
రంగైన రాఘవుకు శృంగార గాత్రునకు
హరివిల్లు విరచియు అతివను పెండ్లాడి
అతి ఘోరవనములో మసలిన రామా మంగళం మంగళం

(2) రాతి నాతిగ జేసి రాక్షసుల వధియించి
ఆది విష్ణుడవని అవతరించిన స్వామి
ఆ పాప ఖర్మునిచే అతివాసు గోల్పోయి
అక్కట వనములొా వెతలు చెందిన స్వామి మంగళం మంగళం

(3) గురువు ఆజ్ఞకు నాడు అతిబద్ధుడై యుండి
రంగైనా తాటకిని సంహరించి
మౌని జన్నము గాసి సౌమిత్రి జాడగాంచి
సకల సంతోషముతొా నీరాజనేత్రా మంగళం మంగళం

(4) నారదులు తుంబురులు నృత్యగానము చేయ
బ్రహ్మరుద్రాదులు పలువిధముల పాడ
దశరథ మహరాజు నిండా దీవెన లిచ్చి
సకల సంభ్రమముతొ శోభిల్లు రామా మంగళం మంగళం

(5) నిగమ గోచర రామ నిత్య పరంధామ
నీకు తర్పణము గాను నీరాజనమ్ము

-శుభం-